విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665
గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 218 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 218 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 6 FRIDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# కష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుంది

విజయవాడ: కష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. గురువారం ఉదయం గన్నవరం చేరుకున్న కేంద్ర మంత్రి ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలతో పాటు వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌లను పరిశీలించారు.ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్.. కేంద్ర మంత్రికి వివరించారు.ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని



హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వెళ్లి వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు. జక్కంపూడి కాలనీ, మిల్క్ ఫ్యాక్టర్ట్ ప్రాంతాన్ని ఎన్డీఆర్ఎఫ్ బోట్‌లో వెళ్లి పరిశీలించారు. అనంతరం విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి శివరాజ్‌సింగ్ చౌహాన్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం నుంచి త్వరగా సాయం అందేలా చూస్తామన్నారు. **(మిగతా 4వ పేజీలో)**

## భారత్‌లోనూ 'సింగపూర్'ల సృష్టి - మోదీ



సింగపూర్: అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ నమూనా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్ కూడా స్వయంగా అనేక 'సింగ్‌పూర్'లను సృష్టించాలనుకుంటోందన్నారు.సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో చర్చలు జరిపారు. ఇది కేవలం ఇది భాగస్వామ్య దేశం కాదని.. అభివృద్ధి చెందుతోన్న దేశాలకు సింగపూర్ ఓ స్ఫూర్తి అని అభివర్ణించారు."భారత్‌లో అనేక సింగపూర్‌లను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీన్ని సాధించేందుకు మనం సహకరించుకోవడం సంతోషంగా ఉంది. మంత్రుల స్థాయిలో నిర్వహించిన చర్చలు ఇందుకు ఓ మార్గనిర్దేశం అవుతాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానిగా లారెన్స్ బాధ్యతలు చేపట్టిన తొలిసారి భేటీ అయ్యామని గుర్తుచేసిన మోదీ.. యువ నాయకత్వంలో సింగపూర్ మరింత పురోగతి సాధిస్తుందని ఆకాంక్షించారు.నైపుణ్య శిక్షణ, డిజిటలైజేషన్, మొబిలిటీ, తయారీ, సెమీకండక్టర్లు, ఏఐ, ఆరోగ్య సంరక్షణ, సైబర్ సెక్యూరిటీ తదితర రంగాల్లో సహకరించుకోవడంపై ఇరువురం చర్చించామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదిలాఉంటే, సింగపూర్ ప్రధానిగా లారెన్స్ వాంగ్ మే నెలలో బాధ్యతలు చేపట్టారు. రెండు దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగిన లీ సీన్ లూంగ్ (72) వైదొలగడంతో డిప్యూటీ పీఎంగా ఉన్న లారెన్స్ ఆ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే.

## విజయవాడలో ముంపు నుంచి బయట పడుతున్న కాలనీలు.. ముమ్మరంగా సహాయక చర్యలు



విజయవాడ: నగరంలోని పలు కాలనీలు వరద ముంపు నుంచి బయటకొస్తున్నాయి. అగ్నిమాపక, పారిశుద్ధ్య సిబ్బంది పలు చోట్ల బురదను తొలగిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి 113 ఫైరింజన్లు విజయవాడకు చేరుకున్నాయి.ఇప్పటికే 50 ఫైరింజన్ల ద్వారా సిబ్బంది ఇళ్లలోని మట్టిని తొలగిస్తున్నారు. 54వ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను మంత్రి సవిత పర్యవేక్షించారు. విజయవాడలోని మొత్తం 32 డివిజన్లలో పలు ప్రాంతాలు ముంపునకు గురైనట్లు అధికారులు గుర్తించారు.

**పైప్‌లైన్ నీటిని తాగొద్దు**

పైపులైన్ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని తాగొద్దని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. విజయవాడలోని 32 డివిజన్లతో పాటు సమీప 5 గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ 200 రకాల మందులు అందుబాటులో ఉంచారు.

**సింగ్ నగర్ నుంచి ఉచిత బస్సులు**

వరద ప్రభావిత ప్రాంతం అజిత్‌సింగ్ నగర్‌లో ఆర్టీసీ ఉచిత బస్సులు అందుబాటులో ఉంచారు. ఇక్కడి నుంచి విజయవాడలోని పలు ప్రాంతాలకు 6 బస్సులు వెళుతున్నాయి. మరోవైపు బుడమేరు వద్ద గండ్లు పూడ్చే పనిలో జలవనరుల శాఖ నిమగ్నమైంది. వర్షంలోనూ ఇక్కడ పనులు కొనసాగుతున్నాయి.

## డిప్యూటీ సీఎంకు స్వల్ప అస్వస్థత.. అయినా అధికారులతో సమీక్ష




అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. వైరల్ జ్వరం, దగ్గుతో బాధ పడుతున్నారు. అయినా, వరద ప్రాంతాల్లోని పారిశుద్ధ్య నిర్వహణపై పవన్ తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని చెప్పారు. స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్‌కి వరద ముప్పుపై ఆరా తీశారు.

## ధవళేశ్వరం వద్ద గోదావరిలో పెరుగుతున్న వరద




ధవళేశ్వరం: గోదావరిలో వరద ప్రవాహం మరింత పెరిగింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుత నీటిమట్టం 11 అడుగులుగా నమోదైంది. ఇక్కడి నుంచి సముద్రంలోకి 8.80 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.మరోవైపు భద్రాచలం వద్ద గోదావరికి వరద ఉద్ధృతి కొనసాగుతోంది. నీటిమట్టం 44.3 అడుగులుగా నమోదైంది. ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. దిగువకు 9,74,666 క్యూసెక్కుల వరద ప్రవాహం వెళ్తోంది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని కలెక్టర్ సూచించారు.

## తప్పిన పెను ప్రమాదం



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇవాళ పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. విజయవాడ వరదల్ని పరిశీలించేందుకు చంద్రబాబు రైల్వే ట్రాక్ ఎక్కారు. అదే సమయంలో వేగంగా రైలు వచ్చేసింది.వెంటనే కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించడంతో చంద్రబాబు తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. దీంతో పార్టీ నేతలు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.విజయవాడ వరద ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యల్ని పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు గత కొన్ని రోజులుగా వరుస పర్యటనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇవాళ బుడమేరు వాగు ప్రవాహం పరిస్థితి చూసేందుకు నగరంలోని మధురానగర్ కు వెళ్లారు. అక్కడే ఉన్న రైల్వే ట్రాక్ పైకి ఎక్కి బుడమేరు ప్రవాహాన్ని అధికారులతో కలిసి పరిశీలిస్తున్నారు. చంద్రబాబుతో పాటు ఆయన భద్రతా కూడా ఉన్నారు. అదే సమయంలో సడన్ గా ఓ రైలు ట్రాక్ పైకి దూసుకొచ్చింది.

## 'ఈవీ' తయారీదారులకు.. రాయితీలు అవసరం లేదు: గడ్కరీ




న్యూఢిల్లీ : విద్యుత్ వాహనాల (ఈవీ) తయారీ పరిశ్రమకు ప్రభుత్వం తరఫున రాయితీలు అవసరం లేదని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.మొదట్లో ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి ఖర్చులు భారీగా ఉండేవని, అయితే.. ప్రస్తుతం డిమాండ్ పెరిగిన దృష్ట్యా ఇవి తగ్గాయని, దీంతో సబ్సిడీలు అనవసరమని పేర్కొన్నారు. బీఎన్ఈఎఫ్ సమావేశంలో పాల్గొన్న గడ్కరీ ఈమేరకు వ్యాఖ్యానించారు."వినియోగదారులు ఇప్పుడు ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను సొంతంగా ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలకు పెద్దగా సబ్సిడీలు ఇవ్వాల్సిన అవసరం లేదు. పైగా.. పెట్రోల్, డీజిల్ వాహనాలతో పోలిస్తే ఈవీలపై జీఎస్టీ తక్కువగా ఉంది. కాబట్టి.. ఇకపై ఈవీల తయారీదారులు ప్రభుత్వ రాయితీలు కోరడం సమంజసం కాదు" అని పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలోపు పెట్రోల్, డీజిల్ వాహనాలు, ఈవీల ధర ఒకే విధంగా ఉంటుందన్నారు.మరోవైపు.. విద్యుత్, హైబ్రిడ్ వాహనాల తయారీ, వాడకాన్ని ప్రోత్సహించేందుకు తీసుకొచ్చిన ఫేమ్ పథకం మూడో దశను మరో రెండు నెలల్లో ఖరారు అవకాశం ఉందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి తెలిపారు. ఈ పథకానికి సంబంధించి వచ్చిన ప్రతిపాదనలపై అధికారులు కసరత్తు చేస్తున్నారని, ఫేమ్ మొదటి రెండు దశల్లో ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు యత్నిస్తున్నారని చెప్పారు.

## బుడమేరు గండ్లను పరిశీలించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్



అమరావతి: విజయవాడలో వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పరిశీలించారు. ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను పరిశీలించారు.అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్.. కేంద్ర మంత్రికి వివరించారు.ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించనున్నారు. అనంతరం జక్కంపూడి కాలనీ మిల్క్ ఫ్యాక్టర్ట్ ప్రాంతాన్ని ఎన్డీఆర్ ఎఫ్ బోట్‌లో వెళ్లి పరిశీలించనున్నారు. విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి తిలకించనున్నారు. గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే సుజనాచౌదరి తదితరులు కేంద్రమంత్రికి స్వాగతం పలికారు.

## మద్యం కుంభకోణం కేసు.. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



దిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఇంకా ఊరట లభించలేదు. ఈ వ్యవహారానికి సంబంధించిన సీబీఐ కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.దీనిపై గురువారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. సెప్టెంబరు 10న తీర్పు వెలువరించినున్నట్టు వెల్లడించింది. దీంతో దిల్లీ సీఎం మరికొన్ని రోజులు జైల్లోనే ఉండనున్నారు.మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదిస్తూ.. సీబీఐ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "మద్యం విధానంపై కేసు నమోదు చేసిన తర్వాత రెండేళ్ల వరకు సీఎంను అరెస్టు చేయలేదు. ఎప్పుడైతే ఈడీ కేసులో బెయిల్ వచ్చిందో.. వెంటనే సీబీఐ 'ఇన్సూరెన్స్' అరెస్టుకు పాల్పడింది. అరెస్టుకు ముందు ఎలాంటి నోటీసులు కూడా పంపించలేదు'' అని కోర్టుకు వివరించారు.ఈ వాదనల అనంతరం సీబీఐ తీరుపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కస్టడీలో ఉన్న వ్యక్తిని అరెస్టు చేయాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలని, ఆ నిబంధన ఎందుకు పాటించలేదని ప్రశ్నించింది. మరోవైపు, కేజ్రీవాల్ బెయిల్ అభ్యర్థనను సీబీఐ వ్యతిరేకించింది. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన సెషన్స్ కోర్టుకు వెళ్లకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లారని సుప్రీం దృష్టికి తీసుకొచ్చింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు దిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది.కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మరుసటి రోజే దిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, అంతకుముందే ఆయన సీబీఐ కేసులోనూ కేజ్రీవాల్ అరెస్టయ్యారు. జూన్ 27 నుంచి సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాల కిట్ల పంపిణీ



అమరావతి: వరద బాధితులకు శుక్రవారం నుంచి నిత్యావసరాల కిట్లు పంపిణీ చేయనున్నట్టు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మొదటి రోజు 50వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పంచదార, రెండు కేజీల ఉల్లిపాయలు, రెండు కేజీల బంగాళదుంపలు, లీటరు వంటనూనెతో కూడిన కిట్‌ను బాధితులకు అందజేయనున్నట్టు చెప్పారు. గురువారం నుంచి వరద ప్రాంతాల్లో సబ్సిడీ ధరలపై కూరగాయల విక్రయాలు మొదలయ్యాయన్నారు. 2 లక్షల కుటుంబాలకు నిత్యావసరాల కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ-పోస్ మిషన్ ద్వారా సరకుల పంపిణీ జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు లేని వారికి ఆధార్ కార్డు ద్వారా లేదా బయోమెట్రిక్ ఆధారంగా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. గ్యాస్ కంపెనీలు కూడా సర్వీస్ చేసేందుకు ముందుకు వచ్చాయని, ముంపు ప్రాంతాల్లో 12 సర్వీస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారని వెల్లడించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## మళ్ళీ మంటలు

మూడు నెలలుగా కాస్తంత ప్రశాంతత నెలకొన్నట్టుందనుకొనే లోగా కథ మళ్ళీ మొదటి కొచ్చింది. మణిపుర్‌లో శాంతి మూణ్ణాళ్ళ ముచ్చటే అయింది. కల్లోలిత ఈశాన్య రాష్ట్రంలో మెయితీల ప్రాబల్య మున్న కొన్ని ప్రాంతాల్లో ఆది, సోమవారాల్లో మునుపెన్నడూ లేని డ్రోన్ దాడులతో దేశం ఉలిక్కి పడింది. ఇప్పటి దాకా భావిస్తున్నట్టు ఇది కేవలం రెండు వర్గాల మధ్య జాతి, మతఘర్షణలే అనుకోవడానికి వీల్లేదని తేలిపోయింది. ముందుగా వేసుకున్న ఒక పథకం ప్రకారం, వ్యవస్థీకృతంగా సాగిస్తున్న యుద్ధనేరాల స్థాయికి దాడులు చేరిపోయాయి. మణిపుర్‌లో ఘర్షణలు తగ్గిపోయాయంటూ ప్రధాని మోదీ చెప్పిన మాటల్లో పస లేదని క్షేత్రస్థాయి సంఘటనలతో స్పష్టమైంది. పైగా భారత భూభాగం లోపలే, సాక్షాత్తూ దేశ పౌరులపైనే ఇలా సైనిక వ్యూహంతో డ్రోన్ దాడులు మొత్తం ఈ ప్రాంతాన్నే భయంలోకి నెట్టి, అస్థిరపరచే కుట్రగా కనిపిస్తోంది. మయన్మార్‌లో జుంటాపై ప్రజాస్వామ్య అనుకూల వేర్పాటువాదులు సాగించే ఈ యుద్ధతంత్రం ఇక్కడ దర్శన మివ్వడం సరిహద్దుల ఆవల ప్రమేయాన్ని చూపుతోంది. ఇది ఆందోళనకరమైన పరిణామం. అత్యాధునిక సాంకేతిక జ్ఞానంతో కూడిన డ్రోన్ల ద్వారా తీవ్రవాదులు రాకెట్ చోదిత గ్రెనేడ్లను ప్రయోగించడంతో ఆదివారం పలువురు గాయపడ్డారు. సోమవారం సైతం మరో గ్రామంపై ఇదే పద్ధతిలో డ్రోన్ దాడులు జరిగాయి. మణిపుర్‌లో హింస కొంతకాలం నుంచి ఉన్నదే అయినా, ఇలా పౌరులపై డ్రోన్లతో బాంబులు జారవిడవడం ఇదే తొలిసారి. అదీ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు వ్యతిరేకంగా గిరిజనుల ఆధిక్యం ఉన్న కొన్ని జిల్లాల్లో కుకీ – జో వర్గాలు నిరసన ప్రదర్శనలు జరి పిన మర్నాడే ఈ ఘటనలు జరగడం గమనార్హం. యుద్ధాల్లో వాడే ఇలాంటి వ్యూహాలను ఇలా అనూహ్యంగా అందరిపై ప్రయోగించి, ఉద్రిక్తతల్ని పెంచినది కుకీలే అన్నది పోలీసుల ఆరోపణ. అదెలా ఉన్నా, ఇది మన నిఘా సంస్థల వైఫల్యానికీ, తీవ్రవాదుల కట్టడిలో మన భద్రతాదళాల వైఫల్యానికీ మచ్చుతునక. పరిస్థితి తీవ్రతను గుర్తించిన ప్రభుత్వం మణిపుర్‌లో జరిగిన డ్రోన్ దాడులను నిశితంగా అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. తీవ్ర వాదులు ఎలాంటి డ్రోన్లను వాడారన్నది మొదలు పలు అంశాలను ఈ కమిటీ నిశితంగా పరిశీలించనుంది. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టా లన్న దానిపై నివేదిక సమర్పించనుంది. అయితే గతేడాది మేలో మొదలైన హింసాకాండ చివరకు ఈ స్థాయికి చేరిందంటే, ఇప్పటికీ చల్లారలేదంటే తప్పు ఎక్కడున్నట్టు? ఉద్రిక్తతల్ని చల్లార్చి, విభేదాలు సమసిపోయేలా చూడడంలో స్థానిక పాలనా యంత్రాంగం ఇన్ని నెలలుగా విఫలమైందన్న మాట. కొండ ప్రాంతాలకూ, లోయ ప్రాంతాలకూ మధ్య బఫర్ జోన్లు పెట్టి, భద్రతాదళాల మోహరింపుతో శాశ్వతంగా శాంతి భద్రతల్ని కాపాడగలమని పాలకులు భావిస్తే పిచ్చితనం. అసమర్థ పాలనతో పాటు అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మాత్రం కుర్చీ పట్టుకొని వేలాడుతూ, ఆ మధ్య కూడా గొప్పలు చెప్పారు. తాము నియమించిన శాంతిదూతలు గణనీయమైన పురోగతి సాధించారనీ, ఆరు నెలల్లో శాంతి తిరిగి నెలకొంటుందనీ ఊదరగొట్టారు. ఆ మాటలన్నీ నీటిమూటలేనని తాజా ఘటనలు ఋజువు చేశాయి. పైపెచ్చు, తాజాగా ఆధునిక సాంకేతికత సాయంతో, అత్యాధునిక ఆయుధాలతో సాగుతున్న దాడులను బట్టి చూస్తే, కొన్ని వర్గాలకు దేశం వెలుపల నుంచి అన్ని రకాల వనరులు అందుతున్నట్టు అనుమానం బలపడుతోంది. దేశ సమగ్రత, సార్వభౌమత్వానికే ముప్పుగా పరిణమించే ఇలాంటి పరిస్థితుల్లో పాలకులు కుంభకర్ణ నిద్ర పోతే పెను ప్రమాదం. శతాబ్దాలుగా అనేక సంక్షోభాలను ఎదుర్కొని, తమ మట్టినీ, మనుగడనూ కాపాడుకొన్న చరిత్ర మణిపుర్ ప్రజలది. అలాంటి ప్రాంతాన్ని పేరుకు మాత్రమే భారత్‌లో భూభాగంగా చూడక, ఆ ప్రాంత ప్రజల బాగోగులు, అక్కడి శాంతి సుస్థిరతలు తాము పట్టించుకుంటామని పాలకులు నిరూపించుకోవాల్సిన సమయమిది. 2023 నుంచి కుకీలు, మెయితీల మధ్య ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రం అట్టుడుకుతోంది. ఎక్కడ ఏ వర్గం ప్రాబల్యం ఎక్కువగా ఉంటే, అక్కడ అది ఆ వర్గపు అడ్డాగా ఇప్పటికే మణిపుర్ అనేక జోన్లుగా అనధికారంగా చీలిపోయింది. ఇంటిలోని ఈ గుండెల మీద కుంపటి చాలదన్నట్టు, ఆ పక్కనే మన దేశానికి సరిహద్దులు సైతం అంతే ఉద్రిక్తంగా తయారయ్యాయి. జుంటాకూ, తిరుగు బాటుదారులకు మధ్య ఘర్షణలతో మయన్మార్ రగులుతోంది. ఇటీవలి రాజకీయ సంక్షోభంతో పొరుగున బంగ్లాదేశ్‌తో వ్యవహారం అస్తుబిస్తుగా ఉంది. ఈ గందరగోళ భూభౌగోళిక వాతావరణం మణిపుర్ వ్యవహారాన్ని మరింత సున్నితంగా మార్చేస్తోంది. అంతా బాగానే ఉందనడం మాని, ఇప్పటికైనా బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ తాము అనుసరిస్తున్న ధోరణిని పునస్సమీక్షించుకోవాలి. మణిపుర్ మరో యుద్ధభూమిగా మిగిలిపోకూడదనుకుంటే, మన పాలకులకు కావాల్సింది రాజకీయ దృఢసంకల్పం, చిత్తశుద్ధి. దేశ అంతర్గత భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదాన్ని గమనించి, తక్షణ నష్టనివారణ చర్యలు చేపట్టాలి. ఏ ఒక్క వర్గానికో కొమ్ము కాయడం మాని, పెద్దన్న తరహాలో అన్ని వర్గాల ప్రజల మధ్య స్నేహ సౌహార్దాలు నెలకొనేలా నిజాయతీగా కృషి చేయాలి. సంబంధిత వర్గాలన్నిటితో రాజకీయ చర్చలు సాగించాలి. ఘర్షణల్ని పెంచిపోషిస్తున్న అంతర్లీన అంశాలను గుర్తించి, వాటిని ముందుగా పరిష్కరించాలి. తాత్కాలిక సర్దుబాటు కాక శాశ్వత శాంతిస్థాపనకై చర్చించాలి. ఇప్పటికైనా పాలకులు వివేకాన్ని చూపగలిగితే, మణిపుర్‌ను మంటల్లో నుంచి బయటపడేయవచ్చు. లేదంటే దేశమంతటికీ కష్టం, నష్టం.

# అన్నమయ్య ప్రెస్ క్లబ్ కమిటీ సర్వసభ్య సమావేశం విజవంతం

రాజంపేట రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 5: అన్నమయ్య జిల్లా రాజంపేట R&B అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న అన్నమయ్య, శ్రీ అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు పాల్గొని అన్నమయ్య ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి 2 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక నిర్వహన తదితర అంశాల పై చర్చించారు. ఈ చర్చలలో రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ , ప్రింట్ మీడియా మిత్రులు అందరూ ఒక్కటై అన్నమయ్య ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని 12వ తేదీ గురువారం R&B అతిథి గృహం లో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ సమావేశానికి విచ్చేయని మీడియా మిత్రులు 12వ తేది గురువారం రాజంపేట కేంద్రంగా పనిచేసే మీడియా మిత్రులు తప్పనిసరిగా R&B అతిథి గృహం లో అన్నమయ్య ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికకు విచ్చేసి ఈ నూతన కమిటీ ఎన్నికను విజయవంతం చేయాలని అన్నమయ్య (రిజిస్టర్) ప్రెస్ క్లబ్ అధ్యక్ష, సెక్రటరీ, కార్యవర్గసభ్యులు పిలుపునిచ్చారు.



# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

## ఐసిడిఎస్ ఎసిడిపిఓ ఎన్.శోభారాణి

(సిద్దవటం) రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 5: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భవతులు బాలింతలు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ఎ సిడిపిఓ ఎన్. శోభారాణి అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని మాధవరం-1 పంచాయతీ పార్వతీపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గర్భవతులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా ఏ సిడిపిఓ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన శిశు వు జననం తల్లి తీసుకునే పౌష్టికాహారంతోనే సాధ్యమన్నారు. గర్భిణీలు తీసుకునే



పౌష్టికాహారంతో కాన్పుల మరణాలు అరికట్టవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిత్యావసర సరుకులతో చేసిన ఆకృతులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్. శ్రీవిద్య, ప్రదం డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ యు. స్వరూపారాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు 15 వేల లీటర్ల పాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం ప్రతినిధి (కారంచేడు) సెప్టెంబర్-5: విజయవాడ నగరంలో గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 15 వేల లీటర్ల పాల ప్యాకెట్లను వరద ముంపు బాధితులకు అందజేశారు. వర్షాల కారణంగా ముంపునకు గురైన విజయవాడ ప్రాంతంలో మూడవరోజు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో నిత్యవసరాల పంపిణీ కార్యక్రమానికి కొనసాగిస్తున్నారు. ఇప్పటికే గత మూడు రోజులుగా పెద్ద ఎత్తున విజయవాడలోని పలు ప్రాంతాలకు ఆహార పొట్లాలు వాటర్ బాటిల్లు, బ్రెడ్, పాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే ఎమ్మెల్యే ఏలూరి పిలుపు మేరకు ఎన్నారైలు పర్చూరు నియోజకవర్గానికి చెందిన పలువురు దాతలు ఆహారం, వస్త్రాలు ,మంచినీరు అందజేశారు. తాజాగా సితార నగర్, విద్యాధరిపురంలో 15 వేల లీటర్ల పాలను బాధితులకు అందజేశారు.

# "బీగాల బాబు" ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొన్న మేడా విజయ శేఖర్ రెడ్డి

(నందలూరు )రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 5: గురువారం నాడు రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం లేబక గ్రామనివాసి తెలుగుదేశం పార్టీ నాయకుడు "బీగాల బాబు" ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొని వారి ఆతిథ్యాన్ని స్వీకరించి వారిని వారి కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించిన, తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎలైట్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బాలసుబ్రమణ్యం తో మేడా విజయ శేఖర్ రెడ్డి విందుని కలిసి స్వీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు లేబక సంజీవ రాయుడు



,లేబక సర్పంచ్ నరసయ్య, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య,ఇరువురి మురళి,కోణపురం ఉపసర్పంచ్ పెంచలయ్య, బత్యాల భాస్కర, బాలయ్య,మధు, మరియు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

# మన్నూరు గ్రామంలో ఘర్షణ ఇద్దరికి తీవ్ర గాయాలు



(మన్నూరు) రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 5 : అన్నమయ్య జిల్లా రాజంపేట మన్నూరు గ్రామం బలిజవీధి లో జరిగిన ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. నారదాసు కిట్టయ్య అనే వ్యక్తి చిన్న పిల్లలు పొట్లాడుకుంటూ ఉంటే ఆపిలల్ని వారించాడు. ఎందుకు కొట్లాడుకుంటునారు, అని అరిచాడు. అదే సమయంలో అక్కడ ఉన్న సాదు సుధ భార్య సువర్ణ, సాధు సునీల్ భార్య బ్రాహ్మణి, సాధ సుమంత్ మరియు తన తల్లి సాలమ్మ బంధువు అనుముల గుండం కవిత కుటుంబ సభ్యులు మొత్తం ఆగ్రహంతో నారదాసు కిట్టయ్య, భార్య సునిత పై రాడ్లు, రాళ్ళు కర్రలతో దాడి చేశారు. వారికి పూర్తిగా రక్తస్రావం గాయాలయ్యాయి. నారదాసు కిష్టయ్య స్పృహ తప్పి పడిపోవడంతో స్థానికులు హుటా హుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉంది ఇది ఇలా ఉండగా దీనికి అంతా పాత కక్షలు మనసులో పెట్టుకొని ఒంటరిగా చూసి దాడి చేశారని బాధితుడు తెలిపారు. మన్నూరు సీఐ రామాంజనేయులు కు వివరణ కోరగా ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# దేశ పునర్నిర్మాణంలో గొప్ప పాత్ర పోషించేవారు ఉపాధ్యాయులు



(రాజంపేట) రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 5 : ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానంపోతు గుంట రమేష్ నాయుడు రాజంపేటలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాజంపేట ఎంఈఓ రఘునాథరాజు గారు సభ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మా సంస్థ ద్వారా గత అనేక సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిల్లా భాగంగా నేడు ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం చాలా మంచి శుభ పరిణామం ఉపాధ్యాయులు సూర్యుడు లాంటివారని వారి వెలుగుతో పాటు విద్యార్థుల్లో జ్ఞాన వెలుగును నింపుతూ దేశ భావి పౌరులుగా దేశ పునర్నిర్మాణంలో వారి పాత్ర ఎంతో ఉందని సమాజంలో మంచి పౌరులుగా ఉండాలంటే అది తరగతి నాలుగోడల మధ్యలోనే నిర్మించబడతారని కావున టీచర్స్ సమాజం పట్ల వృత్తిపట్ల దేశభక్తి పట్ల ఎప్పటికప్పుడు విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు విద్యుత్ తో పాటు నేర్పించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు సుబ్బరాయుడు ఎస్ టి యు రాష్ట్ర నాయకులు వై సుబ్రమణ్యం రాజు విజన్స్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఏ వెంకటసుబ్బయ్య నాయుడు పట్టుపోగుల ఆదినారాయణ పి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు

# రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు బహుమతులు పంపిణీ

రాయల్ జర్నలిజం, (చెన్నూరు,) సెప్టెంబర్, 5: చెన్నూరు మండలం రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ విద్యా వాహిని కార్యక్రమంలో భాగంగా జూలై నెలలో నిర్వహించిన"నీరు ప్రాముఖ్యత నేటి సమస్యలు పరిష్కారాలు" అనే అంశంలో వకృత పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు గురువారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు. ఉమామహేశ్వరి. ఉ



పాధ్యాయులు విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. సీనియర్స్ విభాగంలో గెలుపొందిన విద్యార్థినిలు ఎం శివ కుసుమ. ఏ రామ నిహారిక. పి సంగీత గెలుపొందిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు వక్తృత్వ పోటీలు. ఆటల పోటీలు ఎంతో అవసరం అన్నారు.

# అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి



(చెన్నూరు,) రాయల్ జర్నలిజం,సెప్టెంబర్ ,5, చెన్నూరు మండలంలోని బలసింగాయపల్లి, నజీర్ బేగ్ పల్లె (మెయిన్),సి.బుడ్డాయపల్లెలో ఖాళీగా ఉన్న అంగన్వాడి హెల్పర్ పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ రమాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హత కలిగిన అభ్యర్థులు తేదీ 17-09-2023లోగా దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగినదని ఆమె తెలియజేశారు. మండలంలోని బలసింగాయపల్లి-(ఎస్సీ) నజీర్ బేగ్పల్లి మెయిన్- బిసి సి బుడ్డాయిపల్లి- ఓసి హెల్పర్ పోస్టు ఖాళీగా ఉన్నాయని వీటికి సంబంధించి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసేనాటికి 01-07-2024 తేది కి21 సంవత్సరాలు పూర్తయి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు, దరఖాస్తుదా రులు వివాహ మహిళగా స్థాని కురాలై ఉండాలని తెలిపారు, అభ్యర్థులు తమ దరఖా స్తుతోపాటు విద్యార్హత తో కూడిన ధ్రువీకరణ పత్రాలను ఏదైనా గెజిటెడ్ అధికారితో అటే స్టెడ్ చేయించి వాటిని సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారి కార్యాలయం, కడప లో17-09-2024 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఇవ్వవల సినదిగా ఆమె కోరారు, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు, ఈ పోస్టులకు సంబంధించి అన్ని గ్రామ సచివాలయాల నోటీస్ బోర్డ్ లలో ఉంచడం జరిగిందని ఆమె తెలియజేశారు .

# ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీనివాసులుకు సన్మానం

రాయల్ జర్నలిజం, (చెన్నూరు,) సెప్టెంబర్, 5,విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడే కాకుండా, వారిని సరైన మార్గంలో నడిపిస్తూ క్రమశిక్షణతో తీర్చిదిద్ది సమాజానికి ఉత్తమ పౌరులుగా అందించే గురు దేవుళ్ళందరికీ కూడా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు అని తూర్పు హరిజనవాడ వార్డు మెంబర్ డీకాల రాంబాబు అన్నారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించు కొని తూర్పు హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యార్థులు, గ్రామస్తులు కలసి ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ రాంబాబు మాట్లాడుతూ, మా



పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి .శ్రీనివాసులుకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల గ్రామంలోని పెద్దలు, అలాగే విద్యార్థులు హర్షం వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీనివాసులు మా పాఠశాలకు వచ్చిన తర్వాత మా పిల్లలను ఆయన పిల్లలుగా భావించి విద్యాపరంగానే కాకుండా పిల్లలకు మంచి క్రమశిక్షణతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా పిల్లలను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. గతంలో కంటే మరింత మెరుగ్గా విద్యార్థులు చదువుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి ఉపాధ్యాయులు ఉంటే ఎలాంటి విద్యార్థి అయినా ఉన్నత శిఖరాలకు ఎదగడం తథ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు శ్రీనివాసులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బి.కొత్తకోటలో నామమాత్రంగా తనిఖీలు చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు



(బి కొత్తకోట) రాయల్ జర్నలిజం:-బి కొత్తకోట లో వచ్చారు చూశారు వెళ్లారు అనే పద్ధతిలో తనిఖీలు చేపట్టిన అన్నమయ్య జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి షమీం భాష బి.కొత్తకోట పట్టణంలో రసాయనాలు కలిపిన పండ్లు, నిబంధనలు పాటించని బేకరీ,హోటల్ యజమానులపై చర్యలు తీసుకోమని పట్టణంలో పలువురు కోరిన వారికి నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ దాటి వేస్తున్న ఆహార భద్రతాధికారి హోటల్ యజమానులు నాణ్యతలేని ఆహార అందిస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిపై సామెతల వర్షం కురిపించిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఇలాంటి అధికారులు ఉన్నంతవరకు ప్రజల ఆరోగ్యానికి భద్రత కరువే అని చెప్పవచ్చు గత ఐదు సంవత్సరాలుగా కనిపించని ఆహార భద్రత అధికారులు ఇవాళ వచ్చినా కూడా తనిఖీ చేయకపోవడానికి ఆంతర్యం ఏమిటో ఆహార భద్రత విషయంలో ఎవరికి ఫిర్యాదు చేయాలని అంటూ పలువురు ప్రశ్నించగా సబ్ కలెక్టర్ ,జడ్జ్ , మండల అధికారులకు గానీ ఫిర్యాదు చేయండి అంటూ ఉచిత సలహాలు ఇచ్చి చేతులు దులుపుకున్న అధికారి.లి

# ముంపుకు గురైన పొలాలను పరిశీలించిన జనసేన నాయకులు



రాయల్ జర్నలిజం (కాకుమాను) తీవ్ర వర్షాల ప్రభావంతో నీట మునిగి ముంపుకు గురైన వరి పొలాలను జనసేన పార్టీ నాయకులు గురువారం ఆయా ప్రాంతాలను పరిశీలించారు. మండల పరిధిలోని కొల్లిమర్ల గ్రామంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తో పాటు పలువురు జనసేన పార్టీ నాయకులు కలిసి ముంపు ప్రాంతానికి గురైన పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ రైతులకు వెన్నంటి సహాయ సహకారాల్లో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని రైతులకు హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షులతో పాటు జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, మండల పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాసరావు, జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# ప్రపంచానికి మార్గదర్శిని, మరియ మాత

## ఫాదర్ ప్రకాష్, ఫాదర్ మర్రెడ్డి



(కడప) కల్చరల్ రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 05: ప్రజలందరూ మోక్ష మార్గంలో నడవడానికి, మరియ తల్లి ప్రపంచానికి మార్గదర్శకమని ఆమె పర్యవేక్షణ లేకపోతే పిల్లలు చేరవలసిన లక్ష్యాన్ని చేరుకోలేరని,మోక్షం చేరటానికి మరియతల్లి మార్గమని ముద్దనూరు విచారణ గురువులు రెవ ఫాదర్ మర్రెడ్డి, పాలూరు విచారణ గురువులు రెవ ఫాదర్ ప్రకాష్ లు అన్నారు.గురువారం ఆరోగ్యమాత ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ గురువారం ప్రకాష్ దివ్యబలి పూజనుసమర్పించగా,మర్రెడ్డి,మరియమాత సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, నలుదిశలా చేరియున్న సకల మానవాళిని క్రీస్తు మార్గంలో నడిపించేందుకు మరియ తల్లి వివిధ ప్రాంతాలలో వివిధ రూపాలు వివిధ పేర్లతో పిలువబడుతోంది చెప్పారు వేలంగిణి మాతగా, లూర్దు మాతగా, ఫాతిమా మాతగా, సహాయ మాతగా అనేక ప్రాంతాలలో యువతకు, బాల బాలికలకు దర్శనమిస్తూ పాపములను విడనాడి మోక్ష మార్గం వైపు నడిపిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో, పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ ఎండి ప్రసాదరావు, బిషప్ సెక్రటరీ ఫా, లూర్దురాజు,ఫా విజయరావు, సహాయ డైరెక్టర్ పిల్లి మహేష్, ఆరోగ్యమత మదర్ జనరల్ సుపీరియర్ మదర్ సెల్వి రాయపన్, వారి బృందం, ఆరోగ్యమాత, జే యం జె, క్రీస్తు జ్యోతి సిస్టర్స్ యువత విభాగం, మాధ్యూ అశోక్, హిమ ప్రసాద్, వినీత్, సహాయ్, యం నవీన్, ఎస్ నవీన్, పవన్ కల్యాణ్, రాజేష్, అమృత, అనూష, లాస్య, స్రవంతి, కవిత,చర్చి పెద్దలు జోజప్ప, మోహన్, జార్జి, రాయపరెడ్డి, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుంది

*(మొదటి పేజీ తరువాయి)*

"వరద ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాలు బాగా చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. ఏపీ వరద పరిస్థితులపై ప్రధానికి వివరిస్తా. కేంద్ర కమిటీ నివేదిక చూశాక ఆర్థిక సాయం అందుతుంది. ప్రజలంతా ఐదురోజుల పాటు వరదనీటిలో ఉడిపోయారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు సీఎం ఎంతో కృషి చేశారు. డ్రోన్ల ద్వారా, ఆహారం, తాగునీరు అందించారు. గత ప్రభుత్వ హయాంలో బుడమేరు వద్ద ఆక్రమణలు పెరిగాయి. బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీనీ పిలిపిస్తున్నాం" అని కేంద్ర మంత్రి తెలిపారు. 15 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా తట్టుకునేలా కృష్ణానది కరకట్టలను పటిష్టపరుస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ప్రతి రైతు ఈ పంటను నమోదు చేసుకోవాలి: జిల్లా వ్యవసాయ శా ఖాధికారి చంద్ర నాయక్



రాయల్ జర్నలిజం(రాయచోటి,) సెప్టెంబర్ 5:జిల్లాలో పంట కోత ప్రయోగాలు వ్యవసాయ శాఖ సిబ్బంది సక్రమంగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వ్యవసాయ శాఖ మరియు ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాలు మరియు ఈ పంట నమోదుపై జిల్లాలోని అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ మరియు వ్యవసాయ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ మాట్లాడుతూ.... పంట కోత ప్రయోగాలు ఎంపిక కాబడిన పంటల యందు వ్యవసాయ సిబ్బంది సక్రమంగా నిర్వహించాలని వీటి ద్వారా వ్యవ వ్యవసాయ ఉత్పత్తులను అంచనా వేయడం , రుణ ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ సిబ్బంది ప్రతి ఒక్కరూ కూడా గ్రామంలోని రైతులు సాగుచేసిన పంటలను ఈ పంట నందు నమోదు చేయాలని దీని ఆధారంగా రైతులకి పంటల బీమా పంట నష్ట పరిహారాలు వర్తిస్తాయని కావున పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నందు నమోదు కావాలని కోరారు. ప్రణాళిక అధికారి వెంకట పెద్దయ్య గారు మాట్లాడుతూ అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ అందరూ కూడా ఈ పంట కొత్త ప్రయోగాల పైన మండల స్థాయిలో వ్యవసాయ సిబ్బందికి శిక్షణ నిర్వహించి తగు జాగ్రత్తలు తెలపాలని కచ్చితత్వంతో కూడిన పంట కోత ప్రయోగాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ బి చంద్ర నాయక్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీ వెంకట పెద్దయ్య, శిక్షణ అధికారి శ్రీనివాసులు ,జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు మరియు స్టాటిస్టికల్ అధికారులు పాల్గొన్నారు.

# గురుపూజోత్సవంలో విద్యార్థుల గౌరవ వందనం



రాయల్ జర్నలిజం, (రాయచోటి,)సెపెంబర్5:

లయ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వారిని ఆహ్వానిస్తూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గౌరవ వందనం ప్రదర్శించారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి గౌరవ జిల్లా కలెక్టర్ గారిని అత్యంత గౌరవంతో గార్డ్ ఆఫ్ హానర్ సమర్పించి ప్రదర్శనగా వేదిక వద్దకు తీసుకు వెళ్లడం పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో డీఈవో శివ ప్రకాష్ రెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, నోబుల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం జరిగే పాత కడప చెరువు వద్ద జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లను పరిశీలిన



(కడప )రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 5: జిల్లా పోలీస్ కార్యాలయం కడపగణేష్ నిమజ్జనం సంధర్బంగా వినాయక విగ్రహాలను ఎత్తే భారీ క్రేన్లను దానికి సంబందించిన డ్రైవర్లను సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి ఘటనలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని, నిమజ్జన ప్రాంతంలో లైటింగ్ ,వైద్య సిబ్బంది, గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.నిమజ్జనం ప్రాంతంలో పిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం వేళ ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా నిఘా ఉంచాలన్నారు.జిల్లా ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పీ జి. వెంకట రాముడు, ఎస్.బి ఇన్స్పెక్టర్ యు. వెంకటకుమార్, టూ టౌన్ సి.ఐ నాగార్జున, తాలూకా సి.ఐ వెంకటేశ్వర్లు, సి.కె దిన్నె సి.ఐ శివశంకర్ నాయక్, ఒంటిమిట్ట సి.ఐ కృష్ణంరాజు నాయక్, ఎస్.ఐలు, సిబ్బంది ఉన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులలో పురోగతి సాధించాలి: జిల్లా కలెక్టర్ ఆదేశం

రాయల్ జర్నలిజం (రాయచోటి,) సెప్టెంబర్ 05:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా నీటి యాజమాన్య సంస్థ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్ నందు గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... పనులు పూర్తయి బిల్లుల పెండింగులు ఏవైనా ఉంటే వాటిని వెంటనే కార్మికుల ఖాతాలలో జమ చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిలో వేగవంతం కనిపించాలని అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సందర్భంగా తెలిపారు. అవసరమైన చోట ఫీల్డ్ అసిస్టెంట్ లను త్వరగా నియమించుకోవాలని సిబ్బంది లేకపోవడం అనేది సమస్య కాకూడదని తెలిపారు. గౌరవ ఉపముఖ్యమంత్రి గారి జిల్లా పర్యటనలో భాగంగా పులపత్తూరు



సందర్శించిన సందర్భంగా అక్కడి రైతులు పొలాలలో ఇసుక పేర్కొన్న విషయం ఆయన దృష్టికి తీసుకువచ్చారని, వ్యవసాయ పొలాల పైన పేర్కొన్న ఇసుకను తీసివేయడానికి నరేగా పథకానికి సమన్వయం చేసుకొని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పిడి ని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి మద్దిలేటి, ఏపీడీలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- *అన్ని దానాల్లో అన్న దానం మిన్న...అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి*
- *లయన్స్ క్లబ్ సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి... ఉపాధ్యక్షుడు లయన్ వి. హరీష్ చంద్ర*



రాయల్ జర్నలిజం (రాయచోటి )సెప్టెంబర్ 5: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అమెరికా వాస్తవ్యులు యం.లోకనాథ్ రెడ్డి,లయన్ డా.యం.శ్యామ సుందర్ రెడ్డి ,ఆర్థిక సహాయంతో రాయచోటి టౌన్ లో గుడిసెలలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి శివారెడ్డి తెలిపారు.అనంతరం దాత అమెరికా వాస్తవ్యులు యం.లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలా ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ర,నందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, బండపల్లి భాను ప్రకాష్ ,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గురుపూజోత్స వ వేడుకలు



( రాయచోటి, )రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 5: రాయచోటి పట్టణంలో నీ చిల్డ్రన్స్ పారడైజ్ హై స్కూల్ నందు గురుపూజోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పాఠశాల హెడ్మాస్టర్ ఆర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని మనం ప్రతి సంవత్సరం గురుపూజోత్సవం గా జపుపుకుంటున్నామని తెలిపారు, సమాజంలో నైతిక విలువలు,క్రమశిక్షణ లోపిస్తున్నాయని విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. ఉపాధ్యాదినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. ప్రతి సంవత్సరం మా పాఠశాల లోని ఉపాధ్యాయుల నడవడిక, ప్రతిభ ఆధారంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకొని వారిని ప్రోత్సహించడం జరుగుతుంది, విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా మారి(వేషధారణ) పిల్లలకు పాఠాలను బోధించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇస్లాం, హెడ్మాస్టర్ రాపూరి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆడుకోండి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 5 : పకృతి వైపరీత్యాల్లో నష్టపోయిన బాధితులకు సహాయం చేయడంలో ఆర్థిక స్థితి కలిగిన వారు ముందుకురావాలని బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పాల రాజ్ కుమార్ పేర్కొన్నారు. వరద బాధితులకు సహాయం చేయమని రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు పిలుపుమేరకు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పర్యవేక్షణలో బాపట్ల పట్టణ యువజన అధ్యక్షుడు గోపీనాథ్ 600 మందికి ఆహార పొట్లాలు, మినరల్ వాటర్ బాటిళ్లను సిద్ధం చేశారు. జిల్లాలోని కొల్లూరు మండలం పెసర్లంక పంచాయతీ పరిధిలోని పల్లెకార్ల కాలనీ, మాలపల్లి, పెద్ద మాలపల్లి గ్రామాల్లోని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చాలా వరద నష్టం కలిగిందని స్థానికులను ఆదుకోవడానికి పెద్ద ఎత్తున దాతృత్వం కలిగిన దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు మహేష్, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు జొన్నదల వెంకటేశ్వర్లు, నియోజకవర్గం అధ్యక్షులు రాయన్ ప్రసాదు, పట్టణ యువజన అధ్యక్షుడు గోపీనాథ్, నాయకులు సురేష్, మహేష్, బోరుగడ్డ వెంకటస్వామి, ఉప్పలదిన్నే గీత తదితరులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేసిన కలెక్టర్ ఎస్ పి.



(చిత్తూరు) రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 05 : కాణిపాక బ్రహ్మోత్సవాల ను విజయవంతంగా నిర్వహించేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పూర్తి పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కాణిపాక బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి జిల్లా అధికారుల సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ మణికంఠ చందోలు తో కలసి కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించారు.సీసీ కెమెరాల ద్వారా 24ఐ 7 పర్యవేక్షణ ఉ



ండడం ద్వారా భక్తుల రద్దీ,క్యూ లైన్ లో వచ్చే సమస్యలు,పార్కింగ్ వాహనాల రాకపోకలు తదితర అంశాలన్నింటిపై సులువుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని కమాండ్ కంట్రోల్ రూమ్ లో విడతల వారీగా విధులకు సిబ్బందిని కేటాయించాలని బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి కేటాయించిన అన్ని శాఖలకు సంబంధించిన వారితో సమన్వయం చేసుకునే సిబ్బంది అందుబాటులో ఉండాలని చర్యలు తీసుకోవాలని ఈవో గురు ప్రసాద్ మరియు ఆర్డీఓ చిన్నయ్య ను ఆదేశించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# విజ్ఞానాభివృద్ధికి గురువు పునాదిలాంటివారు - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

- జిల్లా కేంద్రంలో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి గురుపూజోత్సవం వేడుకలు
- సేవలకు సత్కారాలు - 61 మందికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానం
- తల్లిదండ్రులు జన్మనిస్తే. భవిష్యత్తు నిచ్చేది గురువులు - రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ రెడ్డి

రాయల్ జర్నలిజం (రాయచోటి) సెప్టెంబర్ 5: విజ్ఞానాభివృద్ధికి గురువు పునాదిలాంటివారని... నా ఉన్నతకి దోహద పడింది గురువులే అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు.గురువారం రాయచోటి పట్టణంలోని లయ గార్డెన్స్ హాలులో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పురాతన కాలం నుంచి సమాజంలో గురువును స్మరిస్తూ వారి యొక్క ప్రాముఖ్యతను, విద్య పూర్తయిన తర్వాత గురువును సత్కరించే చక్కని సంస్కారం కలిగిన సమాజం మనది. భావి భారత భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులను వారి సేవలను గుర్తించుకొని సన్మానించడం మనందరి కర్తవ్యం. అది మనందరికీ గర్వించదగ్గ విషయం. నేను కలెక్టర్ గా నేడు మీ ముందు ఉన్నానంటే దానికి కారణం నా తల్లిదండ్రులతోపాటు నాకు విద్య నేర్పిన గురువులు. ఒక సాధారణ ప్రభుత్వ పాఠశాల నుంచి ఈ స్థాయికి నేను రావడానికి నా గురువులే కారణం. నాకు విద్య నేర్పిన గురువులందరికీ ఈ శుభసమయాన పాదాభివందనాలు చేస్తున్నాను. ఒక దేశం తన భవిష్యత్తును నిర్మించుకోవడానికి విద్య పునాది లాంటిది. అన్నమయ్య జిల్లాలో విద్య నాణ్యత పెంచడానికి పట్టణ, మండల, గ్రామీణ పాఠశాలల అంతరాలను తగ్గించడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి నా అభినందనలు. విద్య అనేది కేవలం నేర్చుకోవడం కాకుండా సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనలు, విలువలు పెంపొందించడం అనేది ఒక ముఖ్యమైన భాగం. 21వ శతాబ్దంలో మనం ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్ యుగంలో ముందుకు వెళ్తున్నాం. నేటి తరం విద్యార్థులకు అవసరమైనటువంటి డిజిటల్ లెర్నింగ్, నూతన టెక్నాలజీల పట్ల మారుతున్న అవసరాలను ఉపాధ్యాయులు నిరంతరం వారి నైపుణ్యాలను పెంపొందించుకొని వాటిని విద్యార్థులకు అందించడం చాలా అవసరం. జీవిత ప్రయాణంలో విజ్ఞానం, జ్ఞానం మరియు జీవిత విలువలతో మన మార్గాలను ప్రకాశింపజేసేటటువంటి మార్గదర్శక దీపాలు ఉపాధ్యాయులు. వారు మన సమాజానికి మూల స్తంభాలు. ఉపాధ్యాయ పాత్ర బహు విధాలుగా ఉంటుంది. వారు విద్యార్థులకు మార్గదర్శకాలు, స్నేహితులు అప్పుడప్పుడు రెండవ తల్లిదండ్రులుగా కూడా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులు ఉత్సుకతను ప్రేరేపిస్తారు, ఊహలు రేకెత్తిస్తారు, నేర్చుకోవడం పట్ల జీవితాంతం ప్రేమను కలిగించేలా ప్రేరేపిస్తారు. విద్యార్థుల ఎదుగుదలకు నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులందరూ భావిభారత నవ సమాజ స్థాపనకు కృషి చేయాలి. గురువులు విద్యాభివృద్ధికి పాటుపడి అబ్దుల్ కలాం లాంటి ఎంతోమంది మహనీయులను తీర్చిదిద్దారు. భావిభారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. నేటి విద్యార్థులే దేశానికి రేపటి రోజున దిశ దశ మార్గదర్శకులు అవుతారు. ఉపాధ్యాయుల కృషి వల్ల ఎంతోమంది ఐఏఎస్ లు, ఐపీఎస్ లతోపాటు గొప్ప గొప్ప ఉన్నత స్థానాలను చేరుకున్న వారు ఉన్నారు. ఉపాధ్యాయులు నిజాయితీతో విద్యార్థులకు బోధన చేస్తారు. వారి పట్ల ఎనలేని గౌరవం ఉండాలి. దేశంలో ఎంతో అత్యున్నత పదవిలో ఉన్నవారైనా ఉపాధ్యాయుల గొప్పదనాన్ని గుర్తెరిగి గౌరవించడం మన సంస్కృతి. తల్లి తండ్రి గురువు తర్వాతే దైవం అని పెద్దలు చెప్పారు. ఉపాధ్యాయులను సన్మానించడం మనందరి కర్తవ్యం. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారందరికీ నా అభినందనలు. ఉపాధ్యాయులు అందరూ మరింత బాధ్యతగా విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో డిఈఓ శివప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ. అన్నమయ్య జిల్లాలో విద్యాభివృద్ధికి, విద్యా ప్రమాణాలు నాణ్యతకు పాటుపడుతున్న ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారందరితోపాటు మిగిలిన ఉపాధ్యాయులందరూ కూడా విద్య ప్రమాణాలు పెంచేందుకు మరింత బాధ్యతగా కృషి చేయాలని కోరారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం,జిల్లా వ్యాప్తంగా 81 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను కలెక్టరు మరియు రాజంపేటఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి లు ఘనంగా సత్కరించి, జ్ఞాపికా మరియు ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలలోని పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదేశం



రాయల్ జర్నలిజం రాయచోటి, సెప్టెంబర్ 5:గ్రామ సభలలో ఆమోదించబడిన పనుల మీద పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆ శాఖ అధికారులను ఆదేశించారు .బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ డీఈలు , ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితర సిబ్బందితో ఆ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ జిల్లా అధికారి దయాకర్ రెడ్డి... జిల్లాలో ఆ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ పనుల గురించి, మంత్రివర్యులు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన పనుల గురించి కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... పనుల పురోగతిలో వేగవంతం కనిపించాలని సూచించారు. డిఎంఎఫ్ నిధులను అన్ని నియోజకవర్గాలకు సమానంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎస్ ఈ ని ఆదేశించారు. గ్రామ సభలలో ఆమోదించబడిన పనులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ జిల్లా అధికారి దయాకర్ రెడ్డి, డిఈలు ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి : ఎస్సై



రామసముద్రం. సెప్టెంబర్ 5 రాయల్ జర్నలిజం: మండల పోలీస్ స్టేషన్ నందు బుధవారం జరిగిన కమిటీ సమావేశం లో మండల పరిధిలో జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మట్టి ప్రతి మలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.మండపాల నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విద్యుత్ శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని.వివాదాస్పద స్థలాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక విగ్రహాలు ప్రతిష్టించకూడదని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని బలవంతపు విరాళాలు మరియు చందాలు వసూలు చేయరాదని అట్లు ఏవైనా తమ దృష్టికి వచ్చిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని భక్తి భావంతో సాంప్రదాయ బద్ధంగా ప్రతి ఒక్కరూ పండగ జరుపుకోవాలని ఆయన సూచించారు.లౌడ్ స్పీకర్లు ప్రతిరోజు రాత్రి 10:00 నుండి ఉదయం 6 గంటల వరకు ఎట్టి పరిస్థితులను లౌడ్ స్పీకర్స్ వినియోగించరాదని అసభ్యకరమైన అశ్లీల నృత్యాలు ప్రదర్శించరాదని ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది కమిటీ సభ్యుల మరియు మండలం లోని ఉన్నటువంటి ప్రముఖ దేవాలయాల ప్రధాన అర్చకులు మరియు ధర్మకర్తలతో పాటు వినాయక మండపాల నిర్వాహకులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విజయవాడకు బయలు దేరిన మున్సిపల్ సిబ్బంది



రాయల్ జర్నలిజం: రాయచోటి, సెప్టెంబర్5:విజయవాడ వరదలో చిక్కుకున్న ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు రాయచోటి మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ కార్యాలయం దగ్గర ప్రత్యేక వాహనం ఏర్పాటుచేసి అక్కడి నుండి సాగనంపారు వారి సోదరులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా విజయవాడ ను వరదలు చుట్టుముట్టడంతో అక్కడి ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ విదితమే. ఎటు చూసినా రోడ్లు నివాస గృహాలు పూర్తిగా జలదిబ్బంధంలో చుక్కుకున్నాయి. గౌరవ ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు కూడా తన కార్యక్రమాలన్నీ కూడా పక్కనపెట్టి ప్రజాప్రతితులు అధికారులతో మమేకమై అక్కడి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. జలదిబ్బంధంలో చిక్కుకున్న ప్రజలకు ఎప్పటికప్పుడు మనోధారం కలిగిస్తూ వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.

# ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా..

## బెస్ట్ టీచర్ గా సన్మానాన్ని అందుకున్న..

## తిరుమలరెడ్డిపల్లికి చెందిన ఉపాధ్యాయుడు నరసింహులు..



రామసముద్రం సెప్టెంబర్ 5 రాయల్ జర్నలిజం: మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో గురువారం ఎన్ వి ఆర్ కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని రామసముద్రం,నిమ్మనపల్లి, మదనపల్లి రూరల్ మండలం, మదనపల్లి పట్టణంలోని పనిచేస్తున్న ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఇందులో భాగంగా విద్యార్థులకు చక్కగా విద్యాభ్యాస ని బోధించి వారి భవిష్యత్తుకు పునాది వేసిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించారు. రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లికి చెందిన ఇ.నరసింహులను ఎమ్మెల్యే షాజహాన్ భాష ఉత్తమ ఉపాధ్యాయుడిగా మేమెంటో అందజేసి, శాలవతో సన్మానించారు. నరసింహులు కురిజల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఎమ్మెల్యే షాజహాన్ భాష చేతుల మీదుగా తాను ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానాన్ని అందుకోవడం సంతోషపడుతున్నట్లు నరసింహులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.రామసముద్రం మండలంలోని పలువురు ఉపాధ్యాయులు నరసింహులను అభినందించారు.

# అంగళ్లు మాజీ పంచాయతీ కార్యదర్శి ఎం.టి.జి ప్రసాద్ అక్రమాలపై విచారణ జరపాలి

## జిల్లా కలెక్టరుకి పి.సురేంద్ర యాదవ్ ఫిర్యాదు

(కురబలకోట) రాయల్ జర్నలిజం: గత ప్రభుత్వ హయాంలో అంగళ్ళు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన ఎం.టి.జి ప్రసాద్ పంచాయతీలోని ప్రజలను అధికారాన్ని అడ్డం పెట్టుకొని చాలా ఇబ్బందులకు గురిచేశారని,ప్రస్తుతం చిత్తూరు జిల్లా,గంగవరం మండలం ఈవోపిఆర్డిగా విధులు నిర్వహిస్తున్న సదరు పంచాయతీ కార్యదర్శి అక్రమాలపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టరుకి గురువారం టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో నూతనంగా సొంత ఇంటిని నిర్మించతలపెట్టిన పేద ప్రజల దగ్గర నుండి గృహనిర్మాణ అనుమతుల కోసం అక్రమంగా అధిక మొత్తంలో లంచాలను వసూలు చేసి నకిలీ రసీదులు వారికి ఇచ్చారన్నారు.అదేవిధంగా అంగళ్ళు చుట్టుపక్కల గల విలువైన భూముల్లో ప్లాట్స్ వేస్తున్న వ్యాపారస్తులనుండి లంచాలు తీసుకొని ప్లాన్ అప్రూవల్స్ లో పంచాయతీకి రావాల్సిన వాటాను పట్టించుకోకుండా వదిలేశారని ఆరోపించారు.ఇప్పుడు ప్రభుత్వ,ప్రజల వసతులకు కావాల్సిన భూములు తగినన్ని లేకపోవడానికి కారణమయ్యాడన్నారు.వ్యవసాయ భూములను కన్వెక్షన్ లేకపోయినా గృహనిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారని,పంచాయతీ ఇంటిపన్నులకు సంబందించిన బకాయిలను అధికమొత్తంలో స్వాహా చేశారని,ఇంటిపన్నులో పేరు మార్పుకోసం వచ్చిన ప్రజలదగ్గరనుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని పేర్కొన్నారు.ఇది పూర్తిగా రాజకీయ సహకారంతో




చేసి,వాటిని బయటకు రానీయకుండా రాజకీయంగా ప్రజలమీద ఒత్తిడి తెచ్చారని,కావున ఈ విషయాల మీద ప్రజలతో ప్రత్యక్షంగా వ్యక్తిగతంగా పూర్తిస్థాయి విచారణ జరిపి భాదితులకు న్యాయం చెయ్యాలని కోరుకుంటున్నామన్నారు.2019 నుండి 2023 వరకూ బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్స్ లో రూ.25 వెల నుండి రూ.లక్ష వరకు ప్రజల దగ్గర నుండి వసూలు చేసి నకిలీ రసీదులు ఇచ్చారన్నారు.2019 నుండి 2023 వరకూ ఇంటిపన్నులో పేరు మార్చుకోసం వచ్చిన వారి నుండి రూ.10 వేల నుండి రూ.50 వేల వరకూ వసూలు చేశారని,2019 నుండి 2023 వరకూ ఇంటిపన్ను బకాయిలు వసూలు చేసి స్వాహా చేశారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.వీటన్నింటిపై సమగ్రమైన విచారణ జరిపి సదరు పంచాయతీ సెక్రెటరీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆ వంద మందిని వదలను.. లోకేష్‌ను ఫాలో అవుతున్న భూమా అఖిలప్రియ.. సంచలన కామెంట్స్



అమరావతి : ఏపీలో వివాదాస్పద నేతల్లో భూమా అఖిలప్రియ ఒకరు. తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు అఖిలప్రియ.గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంతో ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కేసులతో పాటు కొన్ని రకాల ఆరోపణలు సైతం ఆమెపై వచ్చాయి. తాజాగా ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమె ప్రత్యర్థులకు స్ట్రాంగ్ హెచ్చరిక చేశారు. ఓ 100 మంది తన నుంచి ఇబ్బంది పడేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన అఖిలప్రియ ఓడిపోయారు. అప్పటినుంచి అధికారపక్షం ఆమెను వెంటాడింది. కేసుల మీద కేసులు పెట్టింది. అరెస్టు చేసి జైలుకు కూడా పంపింది. చివరకు ఆమెకు టిక్కెట్ రాదని కూడా ప్రత్యర్థులు ప్రచారం చేశారు. వాటన్నింటికి బ్రేక్ చెబుతూ టిడిపి హై కమాండ్ అఖిలప్రియకు ఆళ్లగడ్డ టికెట్ ఇచ్చింది. ఆమె భారీ మెజారిటీతో గెలుపొందారు. మంత్రి పదవిని ఆశించారు. కానీ వివిధ సమీకరణల్లో ఆమెకు దక్కలేదు. అయితే తనను ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరిని విడిచి పెట్టనని అఖిల ప్రియ హెచ్చరిస్తున్నారు.

### ఆ వంద మందిని వదలరట

ఇటీవల అఖిల ప్రియ మీడియాతో మాట్లాడారు. తనకు ఎదురైన పరిణామాలను వివరించారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురయ్యారు. ఓ 100 మంది తనను ఇబ్బంది పెట్టిన వారి జాబితాలో ఉన్నారని చెప్పుకొచ్చారు. వారందరిపై రివెంజ్ తప్పదని స్పష్టం చేశారు. అయితే నేరుగా దాడులు ఉండవని, కక్షపూరిత కేసులు కావని కూడా ఆమె తేల్చారు. వారు తప్పు చేసినట్టు పూర్తి ఆధారాలు చూపించి చర్యలకు ఉపక్రమిస్తామని భూమా అఖిల ప్రియ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే సొంత పార్టీ శ్రేణులతో పాటు వైసీపీ అభిమానులు సైతం ఈ వీడియోను షేర్ చేస్తున్నారు. ఎవరికి నచ్చినట్టు వారు కామెంట్లు పెడుతున్నారు.

### నాయకత్వం హెచ్చరించినా

భూమా అఖిల ప్రియ దూకుడుకు చంద్రబాబు పలుమార్లు కళ్లెం వేసినట్లు ప్రచారం జరిగింది. దూకుడు తగ్గించుకోకపోతే చర్యలు తప్పవని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. ఇటీవల ఎన్నికల్లో ఆళ్లగడ్డ టికెట్ ఆమెకు రాదని కూడాటాక్ నడిచింది. అయితే గతంలో భూమా కుటుంబం ఏ పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకి వచ్చిందో చంద్రబాబుకు తెలుసు. అందుకే మరోసారి భూమా అఖిలప్రియ కు చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు. అన్ని విధాలా ప్రోత్సహించారు. స్వయంగా ఆళ్లగడ్డ వెళ్లి ఆమెకు మద్దతుగా ప్రచారం చేశారు.అయితే దూకుడు తగ్గించాలని చంద్రబాబు పలుమార్లు ఆమెకు సూచించారు. కానీ ఆమె పెడచెవిన పెడుతూనే ఉన్నారు.

### తల్లిదండ్రుల మరణంతో

2014 ఎన్నికలవేళ శోభా నాగిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అటు తరువాత అస్వస్థతకు గురైన భూమా నాగిరెడ్డి సైతం కన్నుమూశారు. తల్లిదండ్రుల అనుహ్య మరణాలతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు అఖిల ప్రియ. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వెంటనే చంద్రబాబు మంత్రి పదవి ఇచ్చి గౌరవించారు. అయితే రాజకీయ ఆధిక్యం కోసం తరచూ ఆమె ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నారు. అయితే తాజాగా లోకేష్ కు ఫాలో అవుతున్నట్లు కనిపించారు.

# మళ్లీ రెచ్చిపోయిన తోడేళ్లు.. ముగ్గురికి గాయాలు

కౌశాంబి: ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో నరమాంస భక్షక తోడేలు ముగ్గురిపై దాడి చేసింది. వారిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.ప్రథమ చికిత్స అందించాక వైద్యులు బాధితులను ఇంటికి పంపించారు. తోడేళ్ల దాడి అనంతరం ఆ ప్రాంతంలోని ఇటుక బట్టీ సమీపంలో మూడు వన్యప్రాణులకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దీంతో గ్రామస్తులలో మరింత భయాందోళనలు నెలకొన్నాయి. గ్రామస్తులు రాత్రిపూట కర్రలు,రాడ్లతో తమ పశువులను, కుటుంబాలను కాపాడుకుంటున్నారు. గ్రామస్తుల అందించిన సమాచారంతో స్థానిక పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ ఘటన కరారీ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెవారి, ఖోజ్వాపూర్ గ్రామాలలో చోటుచేసుకుంది.బుధవారం సాయంత్రం తమ కుటుంబ సభ్యులు పశువుల మేతను కోసేందుకు పొలాలకు వెళ్లారని నెవారి గ్రామానికి చెందిన రాజ్‌కరణ్‌పాల్ తెలిపారు. ఆసమయంలో తన రెండున్నరేళ్ల మేనల్లుడు ప్రియాంష్ అక్కడ ఆడుకుంటుండగా, ఒక నక్క పొదల్లోంచి బయటికి వచ్చి, ఆ పిల్లాడి మెడను నోట కరుచుకుని పారిపోయే ప్రయత్నం చేసింది. ఆ చిన్నారి ఏడుపు విన్న మహిళలు గట్టిగా కేకలు పెట్టారు. దీంతో తాను, కొంతమంది గొర్రెల కాపరులు పరిగెత్తి ఆ తోడేలు దగ్గరికి వెళ్లగా, అది తమను చూసి పారిపోయిందన్నారు. ఆ తోడేలు అక్కడి నుంచి పరిగెత్తి మేకలు మేపుతున్న రాందాస్ సరోజ అనే మహిళపై దాడి చేసింది. గ్రామస్తులు దానిని తరిమికొట్టడంతో ఆ తోడేలు ఖోజ్వాపూర్ గ్రామం వైపు పరుగు తీసి, అక్కడ సోనుపాల్ అనే వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిందని రాజ్‌కరణ్‌పాల్ తెలిపారు.నెవారి గ్రామానికి చెందిన ధ్యాన్ సింగ్ గత రెండు రోజులుగా తోడేళ్ల గుంపు తమ గ్రామానికి వస్తున్నదని తెలిపారు. ఏ సమయంలోనైనా తోడేళ్ల గుంపు గ్రామంలోకి వచ్చి పిల్లలు, మేకలు, గేదెలపై దాడి చేస్తుందనే భయం తమను వెంటాడుతున్నదన్నారు. రాత్రివేళ పిల్లలను ఇంటి లోపల పడుకోబెట్టి, తాము తోడేళ్ల నుంచి వారిని రక్షించడానికి రాత్రంతా కాపలాగా ఉంటున్నామన్నారు. అటవీశాఖ అధికారులెవరూ పట్టించుకోకపోవడంతో తామే తమ కుటుంబాన్ని, పశువులను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకత పెంచాలి



అనపర్తి (రాయల్ జర్నలిజం ) విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీసి వారు ఏ రంగంలో ఇష్టత చూపిస్తున్నారు ఆ దిశగా వారిని ప్రోత్సహించాలి అని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిఅన్నారు. అనపర్తి మండలం పాలమూరు గ్రామంలో డిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన గురుపూజోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక విద్యార్థి ఉన్నత స్థానానికి చేరాలన్న, ఒక పాఠశాల అద్భుతంగా నిర్వహణ జరుగుతుందన్న దానికి ప్రధానమైన కారకులు ఉపాధ్యాయులే అని అన్నారు. ఉపాధ్యాయులు సక్రమంగా బోధించినప్పుడు, ఒక ఆప్యాయత అనురాగంతో కూడి వారిని లాలిస్తూ, విద్య బోధించినప్పుడు ఆ విద్యార్థి ఉన్నత స్థానానికి చేరతాడని తెలిపారు. పూర్వక కాలం గురుకుల పాఠశాలలో విద్యార్థి ఏ విద్యకు సముచితంగా ఉంటాడు అది గుర్తించి అతనిలోని సృజనాత్మకతను వెలికి తీసేవారు అన్నారు. నేడు విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఉన్న సంబంధ బాంధవ్యాలు చెడిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. కార్పొరేటు విద్యవైపు తల్లిదండ్రులు మొగ్గు చూపడంతో ప్రభుత్వ పాఠశాలలు హాజరు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల శ్రద్ధ తీసుకుని ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల పట్ల అవగాహన కల్పించాలన్నారు. మా తండ్రి మాజీ శాసనసభ్యులు దివంగత మూలారెడ్డి స్త్రీ విద్య నలవర్చుకోవాలి తద్వారా తన కుటుంబం అలాగే సమాజం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో నియోజక వర్గంలో పలు పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. సమాజంలో మార్పు వస్తే తప్ప ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ ఆసుపత్రిలు మునగడ సాగించ లేవని అన్నారు. అనంతరం మండలంలో ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికైన పలువురిని సత్కరించారు. అనంతరం గ్రామస్తులందరూ కలిసి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కె హేమలత



**మరోసారి హేమలత టీచర్ ని వరించిన అవార్డు:**

**జిల్లా కలెక్టర్ డీఈవో శివ ప్రకాష్ రెడ్డి శ్రీధర్,చేతుల మీదుగా అవార్డు ప్రధాన ఉత్సవం**

**పలువురు ప్రజా ప్రతినిధులు, సహ తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు అభినందనలు**

(రామసముద్రం) సెప్టెంబర్ 5 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలోని తూర్పు పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న కే హేమలత సెప్టెంబర్ 5వ తేదీ గురుపూజోత్సవం సందర్భంగా రాయచోటి విద్యాశాఖ కార్యాలయం నుంచి పిలుపు రావడంతో ఆమెకి ఎంతో ఆనందం వేసి ఆవె ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి పేరాడ్ గ్రౌండ్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీధర్, డీఈవో శివ ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పురస్కారాన్ని అందుకుంది. రామసముద్రం నిమ్మనపల్లి మదనపల్లి మండల మదనపల్లి పట్టణంలోని పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆ వేడుకకు హాజరయ్యారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు చక్కగా విద్యాభ్యాసని బోధించి వారి భవిష్యత్తు కి పునాది వేసిన ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టర్ ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు హేమలత మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారతదేశంలోనే సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం రోజు సెప్టెంబర్ 5న ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఈరోజు సెలవు దినం కాదు ఉత్సవం జరుపుకోవాల్సిన దినం. పాఠశాలలో యధావిధిగా జరిగి ఉత్సవాలు జరుపుకుంటాయి. ఈరోజు నా ఉపాధ్యాయులకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పురస్కారాలు, గౌరవ సత్కారాలు నాతో పాటు ఎంతోమందికి జరిగాయి వారందరికీ నా శుభాకాంక్షలు

**నేను ఉపాధ్యాయురాలుగా అక్కడ నుంచి నా ప్రస్థానాన్ని మొదలు పెట్టాను**

ఆమె 1989లో ఉపాధ్యాయురాలుగా మొలకలచెరువు మండలం కురవపల్లిలో మొదలుపెట్టి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలు అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఆమె కంటూ కీర్తి ప్రతిష్టలు సంపాదించుకుంది. ఆమె మండల స్థాయిలో ఐదు సార్లు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికై అవార్డులను అందుకుంది. 2017 మరియు 2019 ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్ సిద్ధార్థ జైన్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డుని అందుకున్నారు. 2011 అంబేద్కర్ సేవా సంస్థ మీకు ఘన సన్మానం నిర్వహించి అవార్డును ప్రధానం చేసింది. ఆమె విద్య బోధనకు విజయానికి వస్తే గురువు స్థాయిలో నుండి శిష్యులకి ఏమి ఇవ్వాలన్నది ఆమె తర్వాతే ఎవరికైనా పిల్లలను ఆమె పనిచేసే పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులు తాపత్ర పడుతుంటారు.



అందుకేగా ఒక ఎంపీపీ పాఠశాలలో దాదాపు 190 మంది పిల్లల దాకా ఆమె పనిచేసే పాఠశాలలో ఉన్నారు. పిల్లలను ఆడిస్తూ పాడిస్తూ వారికి విద్యను అభ్యసించి వారిని ఉన్నత స్థాయికి నిలపాలని ఆమె నిత్యం శ్రమిస్తూ ఉంటుంది.



**పేద పిల్లలను తన పిల్లలగా భావించి ప్రత్యేక శ్రద్ధ**

ఆమెకు పేద పిల్లల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అవసరమైన పుస్తకాలు మరియు దుస్తులు పెన్నులు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకొని ముందుకి నడిపిస్తుంటుంది. పిల్లలకి చిన్నతనం నుంచి నే ప్రకృతిని ఎలా ప్రేమించాలని ఆమె దగ్గర ఉండి వారి దగ్గర మొక్కలు నాటించడం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆమెకి వెన్నతో పెట్టిన విద్య తల్లిదండ్రుల పైన పిల్లలు ఎలా మెలగాలి తల్లిదండ్రుల పట్ల ఎలా ఉండాలి చదువుకొని మంచి భవిష్యత్తుకు ఎలా వెళ్లి వారి గ్రామానికి వారి తల్లిదండ్రులకి ఎలా మంచి పేరు తీసుకురావాలని ప్రతిక్షణం తపిస్తూ పిల్లలకి శిక్షణ ఇస్తూ ముందుకు వెళుతుంది.

**కరోనా కష్టకాలంలో ఎంతోమంది ఆకలి తెచ్చిన హేమలత**

కరోనా కష్టకాలంలో ఎంతోమంది పేదల ఆకలితో అలమటిస్తున్న సమయంలో తనకున్న సంపదలో పేదలకి నిత్యవసర సరుకులను అందజేశారు. మంచి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయురాలుగా, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుకు వెళుతున్న ఆమెకి అవార్డు రావడంతో ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు సహ తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శుభాకాంక్షలు వెల్లివెత్తుతున్నాయి.

# ఏలూరులో వైసీపీకి మరో బిగ్ షాక్.. గంటా ప్రసాదరావు రాజీనామా

అమరావతి : ఏపీలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితమై అధికారానికి దూరమైంది. దీంతో పార్టీకి మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్య నాయకులు సైతం వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. అధినేత ఎంత సర్ది చెప్పినా.. ఒక్కొక్కరుగా పార్టీని వీడుతూ అధినేత జగన్‌కు షాక్‌లు ఇస్తున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ ఏలూరులో వైసీపీకి ఊహించని షాక్ తగలింది. జిల్లాలో సీనియర్ నేతల అయిన గంటా ప్రసాదరావు పార్టీని విడుతున్నట్లుగా ప్రకటించారు. అదేవిధంగా పార్టీ వైసీపీ సభ్యత్వానికి, జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్ష పదవికి ఆయన రాజీనామా చేశారు.

ఈ మేరకు రాజీనామా పత్రాన్ని మాజీ సీఎం జగన్‌కు పంపించారు. కాగా, ప్రస్తుతం జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఆయన భార్య గంటా పద్మశ్రీ బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. త్వరలోనే ఆమె కూడా వైసీపీకి రాజీనామా చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. భార్యభర్తలు టీడీపీ, జనసేనలో చేరే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

# బెజవాడ వరదలు.. నలుగురిని కాపాడి.. తను మరణించిన ఓ యువకుడి సాహస కథ

అమరావతి : వరదతో విజయవాడ నగరం హృదయ విదారకంగా మారింది. ఇప్పుడిప్పుడే వరద తగ్గుముఖం పడుతోంది. అదే సమయంలో భారీగా మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు ఆస్తి నష్టం జరిగిందని అందరూ అంచనా వేశారు. కానీ ఎవరు ఊహలకు అందనంతగా ప్రాణనష్టం సైతం జరిగినట్లు తెలుస్తోంది. చిట్టి నగర్ ప్రాంతానికి చెందిన ఓ 14 సంవత్సరాల బాలుడు గల్లంతయ్యాడు. ఈరోజు శవమై తేలాడు. దీంతో వరదల్లోనే ఆ మృతదేహాన్ని తరలిస్తున్న తీరు కలచివేసింది. కుటుంబ సభ్యులు ఒక బల్లపై మృతదేహాన్ని పెట్టి తరలిస్తున్నారు. కనీసం ఆ మృతదేహాలకు అంత్యక్రియలు చేసేందుకు బంధుమిత్రులు కూడా లేని పరిస్థితి. ఎవరిని కదిపిన హృదయ విదారక గాథలే అక్కడ కనిపిస్తున్నాయి. తాజాగా ఒక యువకుడి విషాదాంతం వెలుగులోకి వచ్చింది. తాను చనిపోతూ నలుగురిని బతికించాడు. పదుల సంఖ్యలో మూగజీవాలను సైతం కాపాడాడు. ఆ ప్రయత్నంలో తాను బలవన్మరణం చెందాడు.

**విధుల్లో ఉండగా ఒక్కసారిగా**

సింగ్ నగర్ ప్రాంతంలో ఒక డైరీ ఫామ్ లో చంద్రశేఖర్ అనే యువకుడు పనిచేస్తున్నాడు. ఆయన ఇద్దరు సోదరులు సైతం అక్కడే పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో వరదలు చుట్టుముట్టాయి. డైరీ ఫామ్ లోకి వరద నీరు ప్రవేశించింది. దీంతో అక్కడున్నవారు చుట్టుకొకరు పుట్టకొకరుగా మారారు. చంద్రశేఖర్ తో పాటు ఆయన ఇద్దరు సోదరులు, మరో ఇద్దరు సహచరులు లోపల ఉండి పోయారు. ఈ క్రమంలో చంద్రశేఖర్ ఎంతో సాహసం చేశారు. కానీ ఈ క్రమంలో వారిని కాపాడి తాను మాత్రం చనిపోయారు.



**ఒక్కొక్కర్ని కాపాడుతూ**

ఒక్కసారిగా వరద రావడంతో అప్రమత్తమైన చంద్రశేఖర్ ఒక్కొక్కరిని షెడ్ పైకి ఎక్కించాడు. అప్పటికే ఆవులు పశువుల శాలలో కట్టేయడంతో వాటిని విడిపించాడు. బయటకు తోలేశాడు. అనంతరం తాను షెడ్ పైకి ఎక్కే క్రమంలో కిందకు పడిపోయాడు. వరదల్లో కొట్టుకుపోయాడు. ప్రస్తుతం ఆయన భార్య ఎనిమిది నెలల గర్భిణి. దీంతో కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.

**ఒక్కొక్కరిది ఒక్కో గాథ**

అయితే వరద బాధిత ప్రాంతాల్లో మృతులది ఒక్కొక్కరిది ఒక్కో గాథ. గల్లంతైన కుమారుడు శవమై తేలడంతో ఒకరు, భార్య గుండెపోటుతో చనిపోవడంతో ఇంకొకరు, కళ్లెదుటే సోదరుడు కొట్టుకుపోవడంతో గుండెలవిసేలా రోదిస్తూ మరొకరు.. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్కరిది దయనీయ గాథ. అందుకే ఎవరిని సముదాయించడం కూడా వీలులేని పరిస్థితి.

# మూర్ఛబోయిన బాలుడిని ఆస్పత్రికి తీసుకెళ్లగా.. స్కాన్ చేసి బిత్తరపోయిన వైద్యులు



అమరావతి : ఈ మధ్యకాలం యువతపై సోషల్ మీడియా ప్రభావం బాగా పడింది. వింత ఛాలెంజ్‌లు, విపరీత పోకడలతో చాలామంది పిల్లలు తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారు. తాజాగా ఈ కోవకు చెందిన ఓ ఘటన బ్రిటన్‌లో చోటు చేసుకుంది. సోషల్ మీడియాలోని ఓ ఛాలెంజ్.. 12 ఏళ్ల బాలుడికి ప్రాణ సంకటంగా మారింది. క్రోమింగ్ ఛాలెంజ్‌లో భాగంగా విపరీతంగా పెర్ఫ్యూమ్ పీల్చి.. గుండెపోటుకు గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. బ్రిటన్‌లోని సౌత్ యార్క్‌షైర్‌కు చెందిన 12 ఏళ్ల బాలుడు ఇంట్లోనే ఒక్కసారిగా మూర్ఛబోయి కుప్పకూలిపోయాడు. తన గదిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతూ.. వణికిపోతూ కుప్పకూలిన అతడ్ని చూసిన తల్లి.. హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లింది. ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో పలుసార్లు మూర్ఛ, గుండెపోటుకు గురయ్యాడు సదరు 12 ఏళ్ల బాలుడు. ఇక చివరికి బాలుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. సదరు బాలుడు ఇలా అవ్వడానికి కారణం క్రోమింగేనని వైద్యులు, పోలీసులు నిర్ధారించారు.

# ధూమ్ సినిమా స్టైల్‌లో చోరీకి ప్లాన్ చేశాడు.. రూ.15కోట్ల వస్తువులు మడతపెట్టేశాడు.. చివరికి పడిపోయాడు..!

అమరావతి : మీరు చాలా ల్లో వెరైటీ స్టైల్స్‌లో దొంగతనాలు జరగడం చూసే ఉంటారు. చోరీలను విభిన్న స్టైల్లో చూపించిన ధూమ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. సరిగ్గా ఇలాంటి ఘటనే మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్లో జరిగింది. ఇక్కడ స్టేట్ మ్యూజియంలో రూ. 15 కోట్లు చోరీకి గురైంది. లూటీ తర్వాత ఆ దొంగ తప్పించుకునేందుకు ఓ ఎత్తైన గోడను ఎక్కాడు. అక్కడి నుంచి కిందకు దూకుతుండగా వెన్నెముక విరిగిపోయింది. ఆ తరువాత ఏం జరిగిందో పూర్తి వివరాల్లోకి వెళితే భోపాల్‌లోని స్టేట్ మ్యూజియంలో దాదాపు రూ. 50 కోట్ల విలువైన వస్తువులు భద్రపరిచారు. ఈ వస్తువుల్లో రూ. 15 కోట్లు చోరీకి గురైంది. వినోద్ అనే 49 ఏళ్ల వ్యక్తి ఈ చోరీకి పాల్పడ్డాడు. అతను దాదాపు 6 నెలలుగా దీని కోసం పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకున్నాడు. గత 6 నెలలుగా అతను తన కొడుకుతో కలిసి ప్రతిరోజూ మ్యూజియంకు వెళ్లేవాడు. అలా అక్కడ ఉన్న భద్రత గురించి పూర్తి సమాచారం తెలుసుకున్నాడు. ప్లాన్ అమలు చేయాలని భావించాడు. అతను దొంగతనం చేసిన ఆ రోజు ఆదివారం. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న ఆయుధాలతో రెండు గదుల తాళాలు పగులగొట్టాడు. ఈ రెండు గదుల్లోని దాదాపు రూ. 15 కోట్ల విలువైన వస్తువులను సర్దేసుకున్నాడు. అనంతరం అతను 25 అడుగుల ఎత్తైన గోడను ఎక్కి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. అతను ఈ గోడ ఎక్కాడు.. కానీ అక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. మూలిగే నక్కపై తాటిపండు అన్నట్టుగా వినోద్‌కి మరో సమస్య ఎదురైంది. చోరీ జరిగిన మర్నాడు సోమవారం కూడా మ్యూజియం మూసి ఉంటుంది. దాంతో అతను సుమారు



రెండు రోజుల పాటు తీవ్ర గాయాలతో లేవలేని స్థితిలో అక్కడే పడి ఉన్నాడు. ఆ మరుసటి రోజు మ్యూజియం తాళం తీయగానే అందరూ షాక్ అయ్యారు. మ్యూజియంలో చోరీ జరిగినట్టుగా గుర్తించారు సిబ్బంది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మ్యూజియం వద్దకు చేరుకున్న పోలీసులు అంతట పరిశీలించగా రెండు గదుల తాళాలు పగులగొట్టి అందులో ఉంచిన బంగారు, వెండి, పాత ఆభరణాలు, నాణేలు మాయమైనట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే మ్యూజియంకు అవతలి వైపు గాయాలతో లేవలేని స్థితిలో ఉన్న వినోద్ యాదవ్‌ను గుర్తించారు. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకుని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వినోద్ యాదవ్ గత 6 నెలలుగా ధూమ్ చూస్తూ.. ఈ దొంగతనానికి ప్రిపేర్ అయినట్టుగా గుర్తించారు. ఈ క్రమంలోనే చోరీకి ముందు వినోద్ మ్యూజియంలోని లోటుపాట్లన్నీ జాగ్రత్తగా గమనించాడని చెప్పారు.

# రంగంలోకి దిగనున్న కేంద్రం.. తగ్గనున్న ఉల్లి ధరలు



అమరావతి : దేశంలో ఉల్లి ధరలు ఏ మాత్రం తగ్గడం లేదు. గత కొన్ని రోజులుగా ఉల్లి ధరలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఖరీదైన ఉల్లిపాయలతో ఇబ్బందులు పడుతున్న ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రజలకు పెద్ద ఊరట లభించనుంది. దేశ రాజధాని, చుట్టుపక్కల నగరాల్లో కిలో ఉల్లి ధర రూ. 60కి చేరడంతో కేంద్ర ప్రభుత్వమే రాయితీపై ఉల్లిని విక్రయించాలని నిర్ణయించింది. ఈ ప్రాంతంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉల్లిని కిలో రూ. 35కి విక్రయించనుంది. మార్కెట్‌లో ధరను తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం చర్యలతో దేశ వ్యాప్తంగా ధరలు దిగి రానున్నట్లు తెలుస్తోంది. కేంద్రం బఫర్ స్టాక్ విడుదల చేయనుండటంతో ధరలు మరంత తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో గురువారం నుంచే ఉల్లి విక్రయాలు ప్రారంభించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. దీని కోసం వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్‌లను ఆదేశించింది. ఈ రెండు ప్రభుత్వ యూనిట్లు సాధారణ ప్రజలకు కిలో ఉల్లిని 35 రూపాయలకే అందజేస్తాయి. ప్రభుత్వ సంస్థలు NAFED, NCCF రెండూ సాధారణ ప్రజలకు చౌక ధరలకు ఆహార పదార్థాలను అందించడానికి ప్రభుత్వం తరపున పనిచేస్తాయి. ఈ సంస్థలు సెంట్రల్ స్టోర్లు, మొబైల్ వ్యాన్లు, ఇతర మార్గాల ద్వారా ప్రజలకు ఆహార పదార్థాలను రాయితీ ధరలకు అందించడానికి పని చేస్తాయి. గత ఏడాది దేశవ్యాప్తంగా ఉల్లితో పాటు టమోటా ధరలు విపరీతంగా పెరిగినప్పుడు, ప్రభుత్వం నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్ ద్వారా ప్రజలకు తక్కువ ధరకు టమాటా, ఉల్లిపాయలను అందించింది.

**ప్రభుత్వం తక్కువ ధరలో పిండి, పప్పులు, బియ్యం:** ద్రవ్యోల్బణం బారి నుంచి సామాన్య ప్రజలను కాపాడేందుకు ప్రస్తుతం ప్రభుత్వం తక్కువ ధరకే పిండి, పప్పులు, బియ్యాన్ని కూడా విక్రయిస్తోంది. గతేడాది ప్రభుత్వం 'భారత్' పేరుతో పిండి, పప్పులు, బియ్యాన్ని మార్కెట్‌లోకి విడుదల చేసింది. అయితే, ఇవి కొంతకాలంగా మార్కెట్‌లో అందుబాటులో లేవు. ఎందుకంటే వాటి ధరలను సవరించిన తర్వాత వాటిని మళ్లీ మార్కెట్లోకి విడుదల చేయనున్నారు.

**ఉల్లి ధర పెరగడానికి కారణాలేంటి?**

పెరుగుతున్న ఉల్లి ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిన నేపథ్యంలో ధరల నుంచి ఉపశమనం కలుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. గత వారం రోజుల్లోనే ఉల్లి ధర కిలో రూ. 10 పెరిగింది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలే ఉల్లి ధరల పెరుగుదలకు కారణమని తెలుస్తోంది. దీంతో హోల్ సేల్ మార్కెట్ లో కిలో ఉల్లి రూ. 40 నుంచి రూ. 45 ఉండగా, మార్కెట్ లో కిలో రూ. 70కి చేరింది.

# Hatred And Violence Against Muslims Have Spread Like an Epidemic in India

An elderly Muslim man is beaten up by Hindu youths in a train, who threaten to throw him out of the train. The train keeps moving. They film their feat.A Muslim labourer is beaten to death by some Hindus in front of everyone. Administration rushing bulldozers to demolish the house or shop of a Muslims the minute he or she is accused of any crime. In a reflex move.Bajrang Dal goons enter school and attack Muslim girls. People of the locality demonstrate against construction of a Mosque and launch an agitation demanding its demolition. Residents of a locality protest against a Muslim buying a house in their lane. A Bharatiya Janata Party (BJP) MLA threatens to enter mosques and kill Muslims.All this and more with some variation is what we get as news in the media on a daily or hourly basis. The media people seem to be bored with their repetition. Such news does not excite one's imagination anymore. Readers or viewers also say that this thing has been said so many times and we know it. What is new in this? Now there is a boring familiarity to such news. People want to read or hear something new every day. Naturally the newspapers do such news space in the front page. There is no question of each attack or death getting the attention of the editorial pages.There is nothing new when we report or say that that violence is being perpetrated against Muslims in India. Hatred is being spread against them. Does saying this once or twice end the matter or do people comprehend its seriousness? Especially Hindus? Administration and police? When this violence is perpetrated every day in different parts of India in different ways, should it not be talked about?Those who get bored of this repetition should also keep in mind that the in each new episode of violence, a new person is targeted. Every person is different from the other, whose history and present is different from others. His world of relationships is different, his joys and sorrows are different.The name of the person who was killed in Charkhi Dadri of Haryana is Sabir Malik and the name of the old man who was attacked in Maharashtra is Haji Ashraf Maniyar. Similarly, the 15 Muslims who were beaten up in Dol Bagan of Upper Assam have 15 different names.Not only are the people being subjected to violence different, the perpetrators of violence are also different. But one thing is common in all these cases: the victims of violence are Muslims and the perpetrators of violence are Hindus driven by the Hindutva hatred. They kill the person not because he is a Sabir nor because he is a Haji Ashraf. The person who is killing does not personally know the person.There is no reason for the Hindu to attack the person he attacks, who happens to be a Muslim. But something happens to the Hindu attacker when he or she learns about the identity of the person who would become her target. The Muslimness of the person is sufficient for the Hindu attackers to humiliate or violate of kill the individual who is for




the attacker only a collective noun: Muslim.I find it surprising that despite having gotten an open license to commit violence against Muslims for the last 10 years, the killers or perpetrators of violence still find it necessary to find and give an excuse for their violence. For example, a person was found carrying beef or another person did some mischief with a Hindu girl. But we have also seen that Muslims can be killed just because they offer Namaaz.The reason given for this violence is that they are occupying public places in the name of Namaaz. But recently we saw the Hindu goons entering a closed premise of a school , force their way into a closed class room and assault Muslim girls offering Namaaz .That means now Muslims are being attacked by the perpetrators who break into their homes and private spaces.Someone can be killed just because they look like a Muslim. After Narendra Modi became the Prime Minister for the first time, Mohsin Sheikh was killed in Pune only because his Muslim-like appearance had infuriated some Hindus. That is why the court also considered the crime of this murder to be less serious. The poor Hindus were offended by Mohsin's Muslim identity , were provoked by it and attacked him! They are not murderers by nature!Some reason is still to be given for all these attacks as if that justifies the violence. But now we can ask why should it be necessary to give a reason for killing a Muslim in India? Can't a Muslim be killed in this country just because he is a Muslim? If not in India where else are we going to kill a Muslim? I think the courts need to make provision for this right to attack, humiliate, kill Muslim just because they are Muslims.It was not long back when it was argued that it was not mainstream, fringe elements are involved in these acts of violence. There was a time when even Narendra Modi was not considered to be the representative of the BJP, forget about Amit Shah. When Modi used to give hate-filled statements against Muslims, it was said that the real leaders are Atal Bihari Vajpayee and Advani, Modi's words should not be taken as BJP's words. They should not be given importance.But now we are seeing that whether it is the Prime Minister or the Home Minister or other ministers of BJP or the Chief Minister and its MPs or MLAs, all are involved in the acts to incite hatred and violence against Muslims. Earlier, RSS organisations like Bajrang Dal and Vishwa Hindu Parishad used to openly commit violence against Muslims. Now hundreds of organisations have come up everywhere which commit violence against Muslims. Even ordinary people join this violence and enjoy it.This violence has reached a new level because now the administration and police are actively committing violence against Muslims. As soon as any allegation is made against a Muslim, the administration arrives with a bulldozer to demolish his house. At many places, they celebrate the demolition of the house with DJ hired using the taxpayers' money. Everyone should enjoy the violence and plight of the Muslims to the fullest!The Uttar Pradesh government closed down meat shops during the Kanwar Yatra, which are mostly owned by Muslims. This year, an order was issued that everyone will have to write their full name outside their shop. Which means Shakeel cannot name his shop Sunny Stores. If he does, he will have to write that this is Shakeel Ahmed's shop so that Hindus can identify him as a Muslim and decide not to do business with him because Muslims are not trustworthy. They keep scheming to corrupt Hindus, cheat them!When it was said in the court that this is discrimination, the government accepted that this is temporary discrimination. They do not mind discriminating against the Muslims. Why can it not be done in India? If not in India, where else should Muslims be discriminated against?Still it can be said that in a country with a population of crores, such incidents are not very frequent. Even among Hindus, those who commit violence on Muslims are very few. This is true but it is also true that the majority of Hindus are not affected by violence on Muslims. Professor VK Tripathi, who works against communalism, went to Charkhi Dadri in Haryana after the murder of Sabir Malik and talked to the Hindus living nearby.He was very disappointed to see that Sabir's Hindu neighbors are completely indifferent to this murder. This murder has not disturbed them. Professor Tripathi has been visiting the places where violence has taken place in the past years. He has generally seen that Hindus, who were not actively involved in this violence, have no problem with violence on Muslims. They don't mind it.the video of the attack on Sabir Malik carefully. Some people are trying to hold the stick of the attacker. But they are doing it very reluctantly. Look at those who have surrounded Sabir and are watching the spectacle of his killing. This is the wider Hindu society.Hindus get angry when all this is said and written. They say that they are being defamed. They allege that we are basically nonviolent but Muslims have forced us to resort to violence. Now when we talk about stopping violence, it is said that we are like this and will remain like this, those who have a problem with this should go to Pakistan or somewhere else.Hatred and violence against Muslims have spread like an epidemic in India. It has made the Hindu society sick but Muslims are paying the price for it. How long should they wait for the Hindus to be cured of this disease? How long?

# Traders dump Maldives debt amid growing default risks

The Maldives, a popular tourist destination, is facing a severe financial crisis as investors rush to offload the country's Islamic bonds, known as sukuk.The selloff has intensified in recent weeks, with the dollar-denominated sukuk due in 2026 dropping below 70 cents on the dollar, a record low.Further, the risk of default looms large as the Maldives grapples with deteriorating external financing and liquidity metrics. Recent moves by the Bank of Maldives to cap foreign currency spending, coupled with a second Fitch downgrade since June, have triggered a rush to dump the country's debt.

Looming debt crisis

The Maldives has about $500 million in outstanding sukuk debt due in 2026, and all eyes will be on the October 8 coupon payment. Purvi Harlalka, a senior emerging-market sovereign debt strategist at M&G, noted in a Bloomberg report that "without a last-minute foreign exchange infusion from China, the Gulf Cooperation Council (GCC), or India, the non-payment of the October coupon is a plausible scenario."Despite gross reserves of $395 million in June, the country's usable reserves are just $45 million. The Maldives Monetary Authority is negotiating a $400 million currency swap with India, but Fitch's downgrade to CC underscores rising default concerns.

What are going to be the implications for the economy?

The Maldives' economy, heavily reliant on tourism, has been recovering from the impact of the COVID-19 pandemic. However, the country remains dependent on imports and a dollar peg that continues to strain reserves.Soeren Moerch, a portfolio manager at Danske Bank, said the bank sold most of its bonds in early summer as reserves fell. "Things are much worse now," he said, adding that the key question is whether Muslim nations will allow the Maldives to default on a sukuk bond?

Geopolitical tensions

The ruling People's National Congress, led by pro-China President Mohamed Muizzu, secured a parliamentary majority earlier this year, complicating the geopolitical landscape. The "India Out" campaign and lack of USD liquidity are red flags for some investors, like Maciej Woznica of Coeli Frontier Markets, who remain cautious about reinvesting in the country.Hence, it is clear that Maldives faces a severe financial crisis as investors dump the country's Islamic bonds due to fears of default.

# Cricketer Ravindra Jadeja joins BJP




Indian cricketer Ravindra Jadeja has joined the Bharatiya Janata Party.Rivaba Jadeja, a BJP MLA and Ravindra Jadeja's wife, shared the news on her social media handle, posting pictures of him as a new member.In her post, Rivaba also shared photos of herself and her husband with their BJP membership cards.The membership drive was recently initiated by BJP National President JP Nadda, who renewed Prime Minister Narendra Modi's membership on September 2 in Delhi.Rivaba had joined the BJP in 2019, and was fielded by the party from the Jamnagar assembly seat in 2022. She emerged victorious on the seat, defeating AAP candidate Karshanbhai Karmur.Ravindra Jadeja, 35, had announced his retirement from T20Is following India's historic T20 World Cup 2024 triumph against South Africa in June.

6.9.24.pmd 7 9/5/2024, 9:15 PM

రాయల్ జర్నలిజం




## అనిరుధ్ బీట్స్ క్లిక్కయినా.. ట్రోల్స్ ఆగట్లే..



సౌత్ ఇండియాలో టాప్ మ్యూజిక్ డైరెక్టర్స్ లలో ఒకరుగా అనిరుద్ రవిచందర్ ఉన్నారు. కోలీవుడ్ లో మేగ్జిమమ్ స్టార్ హీరోల సినిమాలన్నింటికి అనిరుద్ మ్యూజిక్ డైరెక్టర్ గా చేస్తున్నారు. అలాగే ఈ దశాబ్ద కాలంలో ఎన్నో బ్లాక్ బస్టర్ సాంగ్స్ అనిరుద్ నుంచి వచ్చాయి. గత ఏడాది రిలీజ్ అయిన జైలర్, లియో సినిమాల సక్సెస్ లలో అనిరుద్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కి కూడా క్రెడిట్ లభిస్తుందని చెప్పాలి. అనిరుద్ రవిచందర్ సినిమాకి మ్యూజిక్ అందిస్తున్నాడు అంటే ఆ సినిమాకి ఎంతో కొంత హైప్ వస్తుంది. అయితే కోలీవుడ్ లో వచ్చినన్ని సక్సెస్ లు అనిరుద్ కి టాలీవుడ్ లో లభించలేదు. పవన్ కళ్యాణ్ అజ్ఞాతవాసి సినిమాతో అనిరుద్ మ్యూజిక్ డైరెక్టర్ గా టాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. అజ్ఞాతవాసి సినిమాలో సాంగ్స్ హిట్ టాక్ సొంతం చేసుకున్నాయి. తరువాత జెర్సీ మూవీకి అనిరుద్ మ్యూజిక్ అందించారు. ఈ సినిమా సాంగ్స్ కూడా క్లిక్ అయ్యాయి. మూవీ పర్వాలేదనే టాక్ మాత్రమే తెచ్చుకుంది. తరువాత నాని గ్యాంగ్ లీడర్ సినిమాకి అనిరుద్ పనిచేశారు. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా సాంగ్స్ కూడా బాగా పాపులర్ అయ్యాయి. మరల చాలా గ్యాప్ తర్వాత తెలుగులో కూడా దేవర సినిమాకి అనిరుద్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాతో కమర్షియల్ సక్సెస్ కొట్టాలనే కసితో అనిరుద్ ఉన్నారు. కానీ అనిరుద్ కెరియర్ లో ఎన్నడూ లేనన్ని విమర్శలు దేవర సాంగ్స్ ద్వారా ఎదుర్కొంటున్నాడు. దేవర ఫస్ట్ సింగిల్ అయిన ఫియర్ సాంగ్ లియో మూవీలోని బ్యాడాస్ తరహాలోనే ఉందనే విమర్శలు వచ్చాయి. అయిన ఈ సాంగ్ 80 మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుంది. దేవర సెకండ్ సింగిల్ చుట్టమల్లే కూడా పెద్ద హిట్ అయ్యింది. ఈ సాంగ్ కి ఏకంగా 100 మిలియన్ వ్యూవ్స్ వచ్చాయి. అయితే ఈ సాంగ్ ని శ్రీలంక ప్రైవేట్ ఆల్బమ్ పాట 'మానికే మగే హైతే' ట్యూన్ ని కాపీ కొట్టి చేసాడనే విమర్శలు వచ్చాయి. ఈ సాంగ్ హిట్ అయిన కూడా అనిరుద్ పై సోషల్ మీడియాలో దారుణమైన ట్రోలింగ్ నడిచింది. ఒరిజినల్ సాంగ్ కి మ్యూజిక్ కంపోజ్ చేసిన చామత్ కూడా ఈ కాపీట్యూన్ పై రియాక్ట్ అయ్యాడు. అయితే ఈ ఆరోపణలపై అనిరుద్ రవిచందర్ రియాక్ట్ కాలేదు. ఇదిలా ఉంటే దేవర మూవీ నుంచి దావుదీ అనే వీడియో సాంగ్ ని తాజాగా రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఎన్టీఆర్ అభిమానులకి విపరీతంగా కనెక్ట్ అయ్యింది. అయితే అనిరుద్ ఈ సాంగ్ ని బెస్ట్ మూవీలో అరబిక్ కతు, జైలర్ లోని కావాలయ్య సాంగ్ ట్యూన్స్ మిక్స్ కొట్టి చేసాడనే విమర్శలు వస్తున్నాయి. అనిరుద్ గతంలో ఏ సినిమా సాంగ్స్ విషయంలో ఇంత దారుణమైన ట్రోలింగ్ పేస్ చేయలేదు. మొదటిసారిగా దేవరకి మాత్రం కాపీ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై అతను ఏమైనా వివరణ ఇస్తాడా లేదా అనేది వేచి చూడాలి.

# మూవీ రివ్యూ : ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం

**నటీనటులు: విజయ్-స్నేహ-మీనాక్షి చౌదరి-ప్రభుదేవా-జయరాం-ప్రశాంత్-మోహన్-వైభవ్- ప్రేమ్ జీ అమరన్-అమీర్ అజ్మల్-లైలా తదితరులు**

**సంగీతం: యువన్ శంకర్ రాజా**

**ఛాయాగ్రహణం: సిద్దార్థ్ మణి**

**నిర్మాతలు: కల్పత్తి అఘోరం-కల్పత్తి గణేష్-కల్పత్తి సురేష్**

**రచన-దర్శకత్వం: వెంకట్ ప్రభు**



**గత కొన్నేళ్లలో తెలుగులో మంచి ఫాలోయింగ్ సంపాదించిన తమిళ నటుడు విజయ్. గత ఏడాది 'లియో'తో భారీ ఓపెనింగ్స్ తెచ్చుకున్న విజయ్.. ఇప్పుడు 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' (గోట్) మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. వెంకట్ ప్రభు రూపొందించిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:**గాంధీ (విజయ్) బయటి ప్రపంచానికి ఒక ట్రావెల్ ఏజెన్సీలో పని చేస్తున్నట్లు కనిపించినా.. తెర వెనుక సీక్రెట్ ఏజెంట్. ఉగ్రవాద వ్యతిరేక స్పెషల్ టీంలో అతను సభ్యుడు. ఈ విషయం భార్యకు కూడా తెలియకుండా మేనేజ్ చేస్తుంటాడు. ఒక మిషన్లో భాగంగా థాయిలాండ్ కు వెళ్లాల్సిన సమయంలో భార్య తనను అనుమానించడంతో టూర్ పేరు చెప్పి గర్భవతిగా ఉన్న తనతో పాటు కొడుకునూ తీసుకుని థాయిలాండ్ వెళ్తాడు గాంధీ. అక్కడ భార్యకు తెలియకుండా మిషన్లో పాల్గొంటాడు. కానీ గాంధీ వల్ల దెబ్బ తిన్న టెర్రరిస్ట్ గ్యాంగ్ తన ఫ్యామిలీ మీద దాడి చేస్తుంది. ఈ క్రమంలో పిల్లాడైన గాంధీ కొడుకు జీవన్ చనిపోతాడు. అదే సమయంలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన భార్య.. గాంధీని అసహ్యించుకుని దూరమవుతుంది. అలాగే ఏళ్లు గడిచిపోతాయి. సీక్రెట్ ఏజెంట్ గా తన వృత్తిని కొనసాగిస్తున్న గాంధీ.. ఒక మిషన్లో భాగంగా యూరప్ వెళ్తే అక్కడ తన పోలికలతో ఉన్న కుర్రాడు ఎదురవుతాడు. అతనే తన కొడుకు జీవన్ అని తెలుసుకుని ఇంటికి తీసుకొస్తాడు గాంధీ. కానీ ఇక్కడి నుంచే అసలు సమస్యలు మొదలవుతాయి. ఇంతకీ ఇన్నేళ్లు జీవన్ ఎక్కడున్నాడు.. ఏం చేశాడు.. తన వల్ల గాంధీకి వచ్చిన వచ్చిన ఇబ్బందులేంటి.. వాటిని గాంధీ ఎలా అధిగమించాడు.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:**ఒక చెన్నై-28.. ఒక సరోజ.. ఒక గోవా.. ఇలా ఒకప్పుడు తమిళంలో థ్రిల్లర్ కథలను ఎంతో ఎంటర్టైనింగ్ గా తీసి తనకంటూ ఒక ప్రత్యేకమైన అభిమానగణాన్ని సంపాదించుకున్న దర్శకుడు వెంకట్ ప్రభు. కానీ ఎలాంటి దర్శకుడైనా ఏదో ఒక దశలో లయ కోల్పోయి ప్రేక్షకులను నిరాశపరచడం మామూలే. నాగచైతన్యతో తీసిన 'కస్టడీ' చూస్తేనే వెంకట్ ప్రభు ప్రభ కోల్పోయాడని అర్థమైంది. ఐతే ప్రస్తుతం తమిళంలో నంబర్ వన్ హీరోగా ఉన్న విజయ్ తో సినిమా చేస్తున్నాడంటే వెంకట్ మళ్లీ పునరుజ్జీవం పొందుతాడని.. ఒకప్పట్లా మెరుపులు మెరిపిస్తాడని ఆశిస్తే.. ఒకసారి కోల్పోయిన టచ్ అంత సులువగా మళ్లీ తిరిగి రాదని చాటి చెప్పాడు 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' (గోట్)తో. కేవలం పేరు 'గ్రేటెస్ట్' అని పెట్టుకున్నంత మాత్రాన గొప్ప సినిమాలు వచ్చేయవని రుజువు చేస్తుందీ చిత్రం. హాలీవుడ్ మూవీ 'జెమిని మ్యాన్' నుంచి లేపేసిన ఐడియాకు కమర్షియల్ మసాలాలు అద్ది ప్రేక్షకులను అలరించాలని వెంకట్ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. హాలీవుడ్ మూవీలో ఉన్న థ్రిల్లూ లేక.. వెంకట్ అద్దిన కమర్షియల్ మసాలాలూ సరిగా పట్టక.. 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' ఎటూ కాని సినిమాగా తయారైంది. కొన్నేళ్లుగా తన సినిమాలకు తమిళంలోనే కాక తెలుగులోనూ క్రేజ్ తీసుకురాగలుగుతున్న విజయ్.. కంటెంట్ విషయంలో మాత్రం మరోసారి నిరాశపరిచాడు. 'గోట్'లో హీరో ఒక పేరున్న సీక్రెట్ ఏజెంట్. విదేశాలకు వెళ్లి మరీ పెద్ద పెద్ద మిషన్లు అలవోకగా పూర్తి చేసి వస్తుంటాడు. అలాంటి హీరో.. తన కొడుకుని ఎవరో కిడ్నాప్ చేసి చంపేసినట్లు ప్రొజెక్ట్ చేస్తే.. కనీసం చనిపోయింది తన కొడుకునే కాదా అని సరిగ్గా రూఢి చేసుకోడు. కాలిపోయిన ఒక పిల్లాడి శవం.. తన కొడుకు బ్యాగ్.. తనాడుకునే ఓ బొమ్మ అక్కడ కనిపించాయని చనిపోయింది తన కొడుకే అని ఫిక్సయిపోతాడు. తనతో పాటు ఉన్న అధికారులు కూడా అంతే. ఇదే హీరో చాలా ఏళ్ల తర్వాత ఆ కొడుకు బతికొచ్చి తనకు కనిపిస్తే ఇంటికి తీసుకొస్తాడే తప్ప.. అసలు తను అన్నేళ్లు ఏం చేశాడు.. తన నేపథ్యమేంటి.. ఇప్పుడెలా తన కళ్ల ముందుకు వచ్చాడు.. ఇంతకుముందు తన కొడుకు చనిపోయాడనే భ్రమ కల్పించిందెవరు.. దాని వెనుక కుట్ర ఏంటి అని ఆలోచించడు? హీరోను 'గోట్' సీక్రెట్ ఏజెంట్ గా చూపిస్తూ బేసిక్ స్టోరీని.. ప్రధాన పాత్రను ఇంత ఇల్లాజికల్ గా.. పేలవంగా తీర్చిదిద్దుకున్నాక సినిమాలో బ్రిలియన్స్ ఉంటుందని ఎలా ఆశిస్తాం? ఇలా ఆరంభంలోనే సిల్లీ సీన్లతో 'గోట్' నీరుగారిపోయాక ఏ దశలోనూ పైకి లేవదు. ఓల్డ్ హీరో గ్యాంగులో కీలకమైన వ్యక్తి చనిపోయిన వెంటనే యంగ్ హీరో డ్యూయెట్ వేసుకోవడం.. అదే యంగ్ హీరోను ప్రేమించిన అమ్మాయి తన చేతుల్లోనే హత్యకు గురయ్యాక అతను ఐటెం సాంగ్ లోకి వెళ్లడం లాంటివి చూస్తే.. ప్రేక్షకుల ఎమోషన్ తో దర్శకుడికి పని లేదా.. లేక ఆయా సీన్లతో ప్రేక్షకుల్లో ఎలాగూ ఎమోషన్ తీసుకురాలేకపోయామని ఫిక్సయే ఇలాంటివి ప్లేస్ చేశారా అనే అనుమానం కలుగుతుంది. అసలు చిన్నపుడే తల్లిదండ్రులకు దూరమై విలన్ చేతిలో పడ్డ హీరో.. తన కన్నతండ్రి మీద పగబట్టడం.. ఈ క్రమంలో సంఘ విద్రోహ శక్తిగా మారడం వెనుక బలమైన కారణమే కనిపించదు. అది అన్ కన్విన్సింగ్ గా అనిపించడం వల్ల తండ్రీ కొడుకుల పోరు ఏమాత్రం ఆసక్తికరంగా అనిపించదు.

హీరో పైకి ఏదో ఒక మామూలు ఉద్యోగం చేస్తున్నట్లు నటిస్తూ.. తెర వెనుక సీక్రెట్ ఏజెంట్ గా పని చేసే పాత్రలు కథలు భారతీయ భాషల్లో అనేకం చూశాం. మళ్లీ అదే సెటప్ తో సినిమాను నడిపించాడు వెంకట్ ప్రభు ఇందులో. హీరో చేపట్టే ఓ మిషన్ నేపథ్యంలో వచ్చే యాక్షన్ ఘట్టాలతో సినిమా ఆరంభం బాగానే అనిపిస్తుంది. కానీ యాక్షన్ నుంచి ఫ్యామిలీ డ్రామా వైపు కథ మళ్లాక నీరసం మొదలవుతుంది. చాలా బోరింగ్ గా సాగే ఫ్యామిలీ సీన్లలో ఇటు కామెడీ పండలేదు. అటు ఎమోషనూ వర్కవుట్ కాలేదు. హీరో కొడుకు చనిపోవడంతో కథ మలుపు తిరిగే దగ్గర సినిమా కాస్త ప్రేక్షకుల అటెన్షన్ రాబడుతుంది. కానీ ఆ చనిపోయిన కొడుకు తిరిగొచ్చే సీన్లు చాలా పేలవంగా తయారవడంతో మళ్లీ ఆసక్తి చచ్చిపోతుంది. ఐతే ఆ కొడుకు మామూలోడు కాదు.. తిరిగి రావడంలో తన ఉద్దేశాలు వేరు అని తెలిసే ఇంటర్వెల్ బ్యాంగ్ ఆకట్టుకుంటుంది. ఇద్దరు హీరోల మధ్య పోరాటం ఎలా ఉంటుందనే ఆసక్తితో ద్వితీయార్థాన్ని చూస్తాం. కానీ ఉత్కంఠగా సాగుతుందనుకున్న సెకండాఫ్ మెరుపుల్లేకుండా మామూలుగా నడిచిపోతుంది. తండ్రీ కొడుకుల పోరును రసవత్తరంగా చూపించడంలో దర్శకుడు విఫలమయ్యాడు. విజయ్ ని కుర్రాడిగా చూపించడానికి చేసిన ప్రయత్నం ఏమంత ఆకట్టుకోకపోవడం.. ఆ పాత్ర చిత్రణ కూడా ఆసక్తికరంగా లేకపోవడంతో ద్వితీయార్థం కూడా అంతంతమాత్రంగానే సాగుతుంది. మీనాక్షి చౌదరి పాత్రను ముగించిన తీరు.. ప్రభుదేవా పాత్రకు ఇచ్చిన ట్విస్ట్ పేలవంగా తయారై 'గోట్' మీద పూర్తిగా ఆశలు కోల్పోయేలా చేస్తాయి. పైన చెప్పుకున్నట్లే ఎమోషనల్ ఎపిసోడ్ల తర్వాత అసందర్భోచితంగా వచ్చి పడే పాటలు.. బోరింగ్ సీన్లు 'గోట్'ను నీరుగార్చేశాయి. సీఎస్కే ఐపీఎల్ మ్యాచ్ నేపథ్యంలో స్టేడియంలో సాగే క్లైమాక్స్ కొంత పర్వాలేదనిపిస్తుంది కానీ.. అది కూడా సుదీర్ఘంగా సాగడం ప్రతికూలమే. మొత్తంగా త్వరలోనే పూర్తి స్థాయి రాజకీయాల్లోకి దిగబోతున్న విజయ్ నుంచి ఈ దశలో రావాల్సిన సినిమా 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' ఎంతమాత్రం కాదు. ఇందులో విజయ్ మార్కు మాస్ అంశాలూ లేవు. అలాగే వెంకట్ ప్రభు శైలి థ్రిల్లింగ్ ఎంటర్టైన్మెంటూ మిస్ అయింది.

**నటీనటులు:**విజయ్ ఎప్పట్లాగే స్టైల్ గా కనిపించాడు. నటన కూడా అలాగే సాగింది. పెర్ఫామెన్స్ సూపర్ అనిపించే సన్నివేశాలేమీ సినిమాలో లేవు. ఎమోషనల్ సీన్లలో విజయ్ బాగానే చేశాడు. ద్విపాత్రాభినయంలో కొంత వైవిధ్యం చూపించగలిగాడు. యంగ్ విజయ్ పాత్ర కోసం డీ ఏజింగ్ టెక్నాలజీ వాడి ఏదో ట్రై చేశారు కానీ.. తెర మీద అదంత ఎఫెక్టివ్ గా ఏమీ కనిపించలేదు. నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో విజయ్ ఓకే అనిపించాడు. యంగ్ విజయ్ పాత్ర ప్రవేశం తర్వాత వయసు మళ్లిన పాత్రలోనే విజయ్ బాగున్నాడు అనిపిస్తాడు. పెద్ద విజయ్ భార్య పాత్రలో స్నేహ బాగా కుదిరింది. తన నటన ఓకే. మీనాక్షి చౌదరి గురించి చెప్పడానికి ఏమీ లేదు. ఈ సినిమాలో ఆమె ఉంది అంటే ఉంది అనుకోవాలి. తనతో పోలిస్తే విజయ్ కూతురి పాత్రలో చేసిన అమ్మాయి క్యారెక్టర్ కొంచెం బెటర్. ఒక పాట కోసమే మీనాక్షిని పెట్టుకున్నట్లున్నారు. అది కూడా సరిగా రాలేదు. ప్రభుదేవా కాస్త భిన్నమైన పాత్ర చేశాడు కానీ.. అది తేలిపోయింది. ప్రశాంత్.. జయరాం.. అమీర్ అజ్మల్.. వైభవ్.. వీళ్లంతా తమ పాత్రల పరిధిలో ఓకే అనిపించారు. విలన్ పాత్రలో సీనియర్ నటుడు మోహన్ చాలా ఎబ్బెట్టుగా అనిపిస్తాడు. తన లుక్.. నటన ఏవీ ఆకట్టుకోవు.

**సాంకేతిక వర్గం:**విజయ్ గత కొన్నేళ్లలో నటించిన మాస్టర్.. బీస్ట్.. లియో సినిమాలు సరిగా ఆడకపోయినా.. వాటిలో పాటలు.. బ్యాగ్రౌండ్ స్కోర్ ఇచ్చిన ఊపే వేరు. ఈ చిత్రాల్లో అనిరుధ్ తన సంగీతంతో ఒక ఊపు ఊపేశాడు ప్రేక్షకులను. విజయ్ సినిమాల్లో తన పాటలు.. నేపథ్య సంగీతానికి అలవాటు పడ్డ ప్రేక్షకులను 'గోట్'లో యువన్ శంకర్ రాజా నీరసించిపోయేలా చేశాడు. యువన్ ఒకప్పటి సినిమాల స్థాయికి 'గోట్' ఏమాత్రం సరితూగదు. పాటల్లో ఒక్కటీ వినసొంపుగా లేదు. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా ఉత్సాహాన్నిచ్చేలా సాగలేదు. సన్నివేశాల్లోనే బలం లేకపోగా.. బీజీఎం కూడా అంతంతమాత్రం కావడంతో సినిమా మొత్తంలో ఎక్కడా హై అనేదే కనిపించదు. సిద్దార్థ్ మణి ఛాయాగ్రహణం ఓకే. విజువల్ గా సినిమా బాగుంది. నిర్మాణ విలువలకేమీ ఢోకా లేదు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుకు విజయ్ లాంటి టాప్ స్టార్ దొరికినపుడు అందుకు తగ్గ కథాకథనాలు సిద్ధం చేసుకోవడంలో విఫలమయ్యాడు. అజిత్ తో 'మన్కాతా' తీసింది ఈ డైరెక్టరేనా అని ఆశ్చర్యం కలుగుతుంది. రేసీ ఎంటర్టైనింగ్ స్క్రీన్ ప్లేలకు పెట్టింది పేరైన వెంకట్.. ఇప్పుడు టచ్ కోల్పోయాడని 'కస్టడీ'లోనే రుజువైంది. ఇప్పుడు 'గోట్'తో మరోసారి ఆ విషయం స్పష్టమైంది. 'జెమిని మ్యాన్' నుంచి తీసుకున్న ఐడియాను మన కమర్షియల్ సినిమాల స్టయిల్లో విజయ్ కి ఎడాప్ట్ చేయాలని అతను చేసిన ప్రయత్నం ఫలించలేదు. క్లైమాక్సుని సీఎస్కే క్రికెట్ మ్యాచ్ తో కనెక్ట్ చేయడంలో తప్పితే వెంకట్ ప్రభు ముద్ర ఎక్కడా కనిపించదు.

## దూకుడుగా ఆడేందుకు అతడు స్వేచ్ఛనిచ్చాడు: యశస్వి జైస్వాల్



తాను ఎలాంటి బెదరు లేకుండా ఆడేలా టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ సాయం చేసినట్లు యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ వెల్లడించాడు. కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి సిరీస్‌లోనే గంభీర్ నుంచి జట్టుకు పూర్తి మద్దతు లభించిందన్నాడు. "శ్రీలంక సిరీస్ సందర్భంగా నేను గంభీర్‌తో మాట్లాడాను. 'మీదైన శైలిలో మైదానంలో ఆడి ఆటను ఎంజాయ్ చేయండి.. మీకు అండగా ఉంటాము' అని అతడు పేర్కొన్నాడు. ఆ మాటలు మాలో ఆత్మవిశ్వాసం నింపి నిర్భయంగా ఆడేలా చేశాయి" అని యశస్వి పీటీఐకి వెల్లడించాడు. ప్రస్తుతం జైస్వాల్ వన్డేల్లో సత్తా చాటేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు.

### సంసిద్ధతకు దేశవాళీ టోర్నీలు కీలకం

అంతర్జాతీయ మ్యాచ్‌లకు సిద్ధమయ్యేందుకు దేశవాళీ టోర్నీలు చాలా కీలకమని యశస్వి అభిప్రాయపడ్డాడు. "దులీప్ ట్రోఫీ, బంగ్లాదేశ్ సిరీస్‌ల కోసం నేను నెట్స్‌లో చాలా శ్రమిస్తున్నాను. వ్యక్తిగత గోల్స్ కోసం కాదు.. నిలకడగా రాణించేందుకే ఇలా చేస్తున్నాను. క్రికెట్‌లో నిలకడగా రాణిస్తూ.. మెరుగుపడటం చాలా కీలకం. దులీప్ ట్రోఫీ, ఇరానీ ట్రోఫీ వంటి దేశవాళీ టోర్నీలు అంతర్జాతీయ మ్యాచ్‌ల సంసిద్ధతకు చాలా కీలకం. కీలక మ్యాచ్‌ల ముందు ఇలాంటి టోర్నీలు నాలో ఆత్మవిశ్వాసం నింపుతాయి. నా పరిధిలో అత్యుత్తమంగా ఆడి జట్టు విజయాలను అందించడానికి యత్నిస్తాను. దులీప్ ట్రోఫీ వంటి టోర్నీలో చాలా కొత్త విష యాలు నేర్చుకోవచ్చు. టెస్ట్ సిరీస్‌ల ముందు ఇలాంటివి చాలా ఉపకరిస్తాయి" అని జైస్వాల్ పేర్కొన్నాడు. తాజాగా దులీప్ ట్రోఫీలో ఇండియా బి తరపున బరిలోకి దిగిన జైస్వాల్ కేవలం 30 పరుగులు మాత్రమే చేసి ఇండియా ఎ బౌలర్ ఖలీల్ అహ్మద్‌కు వికెట్ సమర్పించుకొన్నాడు. బెంగళూరు చెన్నస్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతోంది.

## 37 ఏళ్లకే కాలేయ వ్యాధి.. ప్రాణాలతో పోరాడుతున్న టాప్ ఆల్‌రౌండర్




భారత-ఐరిష్ క్రికెటర్, టాప్ ఆల్‌రౌండర్ సిమీ సింగ్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. గత కొన్ని రోజులుగా కాలేయం వైఫల్యంతో బాధపడుతున్న అతడు.. పరిస్థితి విషమించడంతో ప్రాణాలతో పోరాడుతున్నాడు. ప్రస్తుతం ఈ క్రికెటర్ గురుగ్రామ్‌లోని ఓ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. కాలేయ మార్పిడి శస్త్రచికిత్స అనివార్యమవడంతో దాతల కోసం ఎదురుచూస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 37ఏళ్ల సిమీ సింగ్ భారత్‌కు చెందినవాడే. పంజాబ్‌లోని మొహాలీలో జన్మించిన అతడు.. ఈ రాష్ట్రం తరఫున అండర్-14, అండర్-17 జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత టీమ్‌ఇండియా అండర్-19లో చోటు దక్కకపోవడంతో హొటల్ మేనేజ్‌మెంట్ చదువుకునేందుకు ఐర్లాండ్ కు వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. 2006లో డబ్లిన్‌లోని ఓ క్రికెట్ క్లబ్‌లో చేరి ప్రొఫెషనల్ క్రికెట్‌ను మళ్లీ మొదలుపెట్టాడు. ఆ తర్వాత ఐర్లాండ్ జాతీయజట్టుకు ఎంపికై ఇప్పుడు టాప్ ఆల్‌రౌండర్‌గా నిలిచాడు. ఆ జట్టు తరఫున ఇప్పటివరకు అంతర్జాతీయంగా 35 వన్డేలు, 53 టీ20లు ఆడాడు. వన్డేల్లో 39 వికెట్లు, టీ20ల్లో 44 వికెట్లు తీశాడు. 2021లో దక్షిణాఫ్రికాపై వన్డేలో సెంచరీ సాధించాడు. ఐదారు నెలల క్రితం సిమీ ఉన్నట్టుండి తీవ్రమైన జ్వరంతో బాధపడ్డాడు. అప్పటినుంచి అతడి ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. డబ్లిన్‌లో ఎన్ని హాస్పిటళ్లు తిరిగినా కారణం తెలియరాకపోవడంతో ఈ ఏడాది జూన్ చివర్లో భారత్‌కు తిరిగొచ్చాడు. ఇక్కడికి వచ్చిన తర్వాత కామెర్ల బారినపడి ఆసుపత్రిలో చేరాడు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించగా.. కాలేయం చెడిపోయినట్లు తేలింది. పరిస్థితి మరింత విషమించడంతో కుటుంబసభ్యులు అతడిని సెప్టెంబరు 3న గురుగ్రామ్‌లోని ఆసుపత్రిలో చేర్చారు. అతడు కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. వీలైనంత త్వరగా కాలేయ మార్పిడి చేయాలని సూచించారు. ఇందుకు అతడి భార్య అంగీకరించి తన కాలేయంలో కొంత భాగం ఇచ్చేందుకు ముందుకొచ్చినట్లు సమాచారం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com